# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 20, నవంబర్ 2024 | 16 పేజీలు


## నేడు వేములవాడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



వేములవాడ ప్రభాతవార్త: ముఖ్యమంత్రి మరి రేవంత్‌రెడ్డి బుధవారం వేములవాడలో పర్యటించనున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం కేటాయించిన 76 కోట్ల పనులకు, రాజన్న ఆలయ ప్రధాన ద్వారం నుండి బ్రిడ్జి వరకు 47 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పుతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హెలికాప్టర్ ద్వారా వేములవాడకు నేడు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు చేరుకుంటారు.

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- 1100 మంది పోలీసులతో భారీ బందోబస్తు

2 లో..

## మామూళ్ల మత్తులో ఎక్సైజ్

### అర్బన్ వైన్స్‌లకు ఓ రేటు
### రూరల్ వైన్స్‌లకు సప "రేటు"
### ఎన్ని బెల్ట్ షాపులు ఉంటే అంత ఎక్కువ ముడుపులు




కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్నప్పటికి అవి చాలవన్నట్లు కొన్ని శాఖల అధికారులు అవినీతికి పెద్దపీట వేస్తూ, మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారు. ఆ శాఖ పేరులోనే మత్తు ఉంది..ఇంకేముంది అవినీతి మత్తు వారు ఎక్కించుకొని వాటాలు పంచుకొని దర్జాగా ఉద్యోగాలు చేస్తున్నారు. అవినీతినీ ప్రోత్సహించడం, మామూళ్ల తీసుకోవడం కోసం ఒక సపరేట్ వ్యవస్థనే కరీంనగర్ అబ్కారీ(ఎక్సైజ్ శాఖ) అధికారులు ఏర్పాటు చేశారంటే వాళ్ళ బరితెగింపుకు నిదర్శనంగా నిలుస్తుందనే చెప్పుకోవచ్చు.. అసలు మద్యం దుకాణాల్లో ఉండే వ్యక్తికి కూడా అది మామూళ్ళు అని తెలియదు.

2 లో..

## ఏసీబీకి పట్టుబడ్డ అవినీతి తిమింగళం

- లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులను గమనించి ఉడాయించిన ఆర్ఐ
- తహశీల్దార్ సూచన మేరకేనని ఏసీబీ వెల్లడి
- తహశీల్దార్ రిమాండ్



గోదావరిఖని, ప్రభాతవార్త: ఏసీబీ వలకు అవినీతి తిమింగళం చిక్కింది. ఇసుకను తరలిస్తుండగా పట్టుబడిన ట్రాక్టర్‌ను విడిచి పెట్టాలంటే లంచంగా డబ్బులు డిమాండ్ చేసిన తహశీల్దార్, ఆర్ఐ ఎసిబికి పట్టుబడ్డారు.

2లో...




# నేడు వేములవాడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



మొదటి పేజి తరువాయి...

హెలికాప్టర్ ద్వారా వేములవాడకు నేడు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు చేరుకుంటారు. ముందుగా రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు.పర్యటన ఇలా..సీఎం రేవంత్ రెడ్డి ఉదయం 9:30 కు హెలిక్యాప్టర్ ద్వారా వేములవాడ చేరుకుంటారు. 10 గంటలకు రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేస్తారు. రాజన్న ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభస్థలికి 10 గంటల 30 నిమిషాలకు చేరుకుంటారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారు.సీఎం పర్యటనకు సర్వం సిద్ధం..వేములవాడ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాజన్న ఆలయ గుడి చెరువులో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. 30 ఎకరాలలో ఉన్న బహిరంగ సభ స్థలాన్ని చదును చేశారు. హెలిప్యాడ్ నుండి బహిరంగ సభ వేదిక వరకు తారు రోడ్డు వేశారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ ఐజి ఎస్పీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు 50 వేల మందిని తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేస్తుంది.పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..సీఎం పర్యటనలో భాగంగా వేములవాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సంబంధించి 76 కోట్లను విడుదల చేశారు. అందుకు సంబంధించి పనులను వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు. బ్రిడ్జి నుండి ఆలయ ప్రధాన ద్వారం వరకు 47 కోట్ల నిధుల తో రోడ్ల వెడల్పు కు శంకుస్థాపన చేస్తారు. మిడ్ మానేరు ముంపు గ్రామాలలోని 4696 మంది నిర్వాసితులకు 235 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల పనులకు, 50 కోట్లతో చేపట్టే నూలు డిపో నిర్మాణ పనులకు, 45 కోట్లతో మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు, 166 కోట్లతో వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులు, 35 కోట్లతో అన్నదానం సత్రం నిర్మాణ పనులు వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు.పటిష్ట పోలీసు బందోబస్తు..సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు వేములవాడ లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐజి, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సీఎం సందర్శించే ప్రాంతాలను పోలీసులు జల్లెడ పట్టారు. డాగ్ స్క్వాడ్ మెటల్ డిటెక్టర్లతో ముమ్మర తనిఖీలు చేశాయి. సుమారు 11 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆంక్షలు విధించారు. నేడు ఉదయం 8 గంటల నుండి సీఎం పర్యటన ముగిసే వరకు పట్టణంలో పోలీస్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.

# మామూళ్ల మత్తులో ఎక్సైజ్

మొదటి పేజి తరువాయి...

ఎక్కడో మద్యం దుకాణం యజమాని ఉంటాడు...అక్కడ గుమాస్తాను పెట్టి మద్యం దుకాణాలు నడిపిస్తుంటారు. అధికారులు మాత్రం యజమానులకు ఫోన్ చేసి మామూళ్ల గురించి అడిగి ఎక్కడికి పంపాలో చెప్తారు.ఇంకేముంది మద్యం దుకాణాల యజమానులు దుకాణంలో ఉన్నవారికి ఫోన్ చేసి ముడుపులు ఏక్కడ ఇవ్వాలో చెప్తారు...ఇచ్చే వారికి ఎవరికి ఇస్తున్నారు,ఏక్కడ ఇస్తున్నారో కూడా తెలియదు...అంత చాక చక్యంగా కరీంనగర్ మద్యనిషేధ,అబ్కారీ శాఖ అధికారులు ఎక్కడ,ఎవరికి అనుమానం రాకుండా, దొరకకుండా మామూళ్ళు తీసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.



**అర్బన్ కో రేటు.. రూరల్ కు సపరేట్:**

జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు అర్బన్ ప్రాంతాల్లో ఒక రేటు...రూరల్ ప్రాంతాల్లో మరో రేటు నిర్ణయించుకొని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది..కరీంనగర్ జిల్లాలో ఐదు అబ్కారీ శాఖ కార్యాలయాల సర్కిల్స్ ఉన్నాయి....అందులో కరీంనగర్ అర్బన్,కరీంనగర్ రూరల్,జమ్మికుంట, హుజూరాబాద్,తిమ్మాపూర్ లలో ఎక్సైజ్ స్టేషన్ లు ఉండగా వాటి పరిదిలో 94 వైన్ షాపులు,31 బార్లు ఉన్నాయి...మద్యం దుకాణాలు,బార్ల నుంచి నెలనెల మామూలు రావాల్సిందే.... లేకపోతే బెదిరింపు దాడులు చేయడం ఎక్సైజ్ అధికారులకు పరిపాటే.

**ఎన్ని బెల్టు షాపులు ఉంటే అంతా ఆదాయం:**

అసలు బెల్ట్ షాపుల అవి ఎలా ఉంటాయి..అవి ఎక్కడ ఉన్నాయి అని అడిగిన వారినే రివర్స్ ప్రశ్నలు అడుగుతారు.. జిల్లాలో అసలు బెల్ట్ షాపులు లేవు అని యదేచ్ఛగా అబ్కారి శాఖ అధికారులు చెప్తుండటం గమనార్హం...కానీ ఎక్సైజ్ అధికారులకు తెలిసే జిల్లాలో సుమారు 180 బెల్టు షాపులు నడుస్తున్నాయి...వాటిని అడ్డుకోరు,కానీ వారి వద్దనుండి మామూలు మాత్రం తీసుకుంటూ చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నట్లు సమాచారం....పైగా ఆ శాఖపై ఒక భారం ఉందట..అదేమిటో చెప్తే ముక్కున వేలేసుకుంటారు మరి.... అధికంగా ప్రజలకు మందు తాగించి ప్రభుత్వానికి ఆదాయం తేవాలని కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి ఉందని వారు చెప్తుండటం గమనార్హం.. ఈ విషయంపై వివరణ కోరేందుకు కరీంనగర్ ఎక్సైజ్ ఉన్నతాధికారినీ ఫోన్ లో సంప్రదించే ప్రయత్నం చేసినప్పటికీ ఆ అధికారి స్పందించలేదు....

# ఏసీబీకి పట్టుబడ్డ అవినీతి తిమింగళం

మొదటి పేజి తరువాయి...

అయితే తహశీల్దార్ సూచనల మేరకు లంచం తీసుకుంటుండగా, ఎసిబి అధికారులను గమనించిన ఆర్ఐ అక్కడి నుంచి ఉడాయించారు. బాధితుడు రామగుండంకు చెందిన ఆలకుంట మహేష్ తెలిపిన వివరాల ప్రకారం... తన ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా, గత మూడు రోజుల క్రితం పోలీసు తనిఖీల్లో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామికి పట్టుబడ్డాడని తెలిపారు. పట్టుబడ్డ ట్రాక్టర్‌ను ఎస్ఐ వెంకటస్వామి తహశీల్దార్ కార్యాలయానికి తరలించారని చెప్పారు. దీంతో తాను తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లి జరిమానా చెల్లిస్తా తన ట్రాక్టర్‌ను అప్పగించాలని కోరగా, తహశీల్దార్ రమేష్ 50వేల రూపాయల లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశాడని తెలిపారు. అంత డబ్బు తాను ఇవ్వలేనని చెప్పగా, 25వేలు అయిన ఇస్తే ట్రాక్టర్ అప్పగిస్తానని చెప్పాడన్నారు. దీంతో తాను ఎసిబి అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. అయితే ఎసిబి అధికారులు తనకు సీక్రెట్ కెమరా ఇచ్చి పంపారని, అందులో తహశీల్దార్ చివరకు 12వేల రూపాయలు ఇస్తే వదిలి పెడతామని ఒప్పందం చేసుకున్నట్లు రికార్డు అయిందని తెలిపారు. దీంతో తాను మంగళవారం 12వేల రూపాయలతో తహశీల్దార్ రమేష్‌ను కలవగా, తాను డబ్బులు నేరుగా తీసుకోనని, ఆర్ఐ శ్రీధర్‌కు ఇవ్వాలని చెప్పగా, అక్కడే ఉన్న ఆర్ఐకి ఆ డబ్బు ఇచ్చానని తెలిపాడు. ఇదే సమయంలో ఎసిబి అధికారులు తహశీల్దార్ కార్యాలయంలోకి రావడాన్ని గమనించిన ఆర్ఐ తాను ఇచ్చిన డబ్బును అక్కడే పడేసి అక్కడి నుంచి మెల్లగా జారుకొని ఉడాయించాడని తెలిపారు. తహశీల్దార్ సూచన మేరకు లంచం తీసుకున్నట్లు కెమరాలో రికార్డు అవడంతో తహశీల్దార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.








# స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, ప్రతిరోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కోనవలసి ఉంటుందని, ఈ ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉండటం వల్ల చాలా నేర్చుకున్నామని విద్యార్థులు వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. అదేవిధంగా చిన్మయ మిషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత పోటీలు నిర్వహించారు. ఒకటవ తరగతి నుంచి ఆరవ తరగతి వరకు దాదాపు 400కు పైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. భగవద్గీతలో ఐదవ అధ్యాయం( కర్మ సన్యాసయోగం) లో ఈ పోటీలు నిర్వహించగా దాదాపు 50 కి పైగా విద్యార్థులు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుపొందారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ తరలింపునకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - మంథని మున్సిపాలిటీ అధికారులతో కలెక్టర్ రివ్యూ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మంథనిలో ఉన్న మార్కెట్ యార్డ్ తాత్కలికంగా తరలించేందుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో మంథని మున్సిపాలిటీపై అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి రివ్యూ నిర్వహించారు. మున్సిపాలిటీ పారిశుద్ధ్య విధులకు అవసరమైన వాహనాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పట్టణంలోని కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పిఆర్ గిరీష్ బాబు, జడ్పి సిఈఓ నరేందర్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితరులున్నారు.

# విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఉపాధ్యాయులకు నిర్వహించిన ఒక రోజు ఒరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సబ్జెక్ట్‌లో విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు బేరీజు వేస్తూ డిసెంబర్ నెలలో నిర్వహించే మిడ్యాండ్ టెస్ట్‌లో వారి యొక్క ఓరల్ రీడింగ్ ఫ్రీక్వెన్సీ, రీడింగ్ కంప్రెషన్ పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# కనీస వసతులు కల్పించని పెట్రోల్ బంకులు

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు**

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త: జగిత్యాల లో పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కనీస వసతులు కల్పించకపోవడంతో ప్రతి రోజు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే పెట్రోల్ బంకు యజమానులు కనీస వసతులు కల్పించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు .కనీస వసతులు అయినా మరుగుదొడ్లు ఉచిత వాటర్ ఉచిత ఎయిర్ ఫిల్లింగ్ మిషన్ ఉచిత ప్రథమ చికిత్స సదుపాయం లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు . ప్రతిరోజు రాత్రి 10. 30 నిమిషాలకు అన్ని పెట్రోల్ బంకులు మూసి వేయడంతో వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు. పడుతున్నారు. జగిత్యాలలో గల ప్రతి పెట్రోల్ పంపులు ఎటువంటి మోలిక సదుపాయాలు కల్పించడం లేదు దీనిపై వారిని ప్రశ్నిస్తే వాహనదారులపై దురుసుగా ప్రవర్తించడం నిత్యం వాహనదారులతో గొడవ పడడమే నిత్య కృత్యంగా మారింది ఆయిల్ కంపెనీలు వాహనదారుల మోలిక సదుపాయాలకు సబ్సిడీలను అందించినప్పటికీ వాహనదారులకు ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదు వీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించే ఆయిల్ కంపెనీల అధికారులు పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పెట్రోల్ పంప్ యజమానులకు ఆసరాగా మారింది

## రైతులు వరి కొయ్యలను తగలబెట్టకూడదు

**మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష**

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో వరి పంట కోసిన పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు వరి పంట కోసిన తరువాత వరి కొయ్యలను నిప్పంటించి కాలుస్తున్నారు.దీని వలన,భూమి లో వుండే వ్యవసాయ మిత్ర పురుగులు మరియు సూక్ష్మ జీవులు నశిస్తున్నాయి అన్నారు.కొయ్యలు కాల్చడం వలన భూ కర్బన పదార్థం స్థాయి తగ్గడం తో పాటూ వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది అన్నారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.వరి కోత మెషీన్స్ ద్వారా పంట కోసేటపుడు వరి గంట మొదటికి కోయడం.వరి కోతల తరువాత వరికొయ్యాలను నీరు పెట్టి కలియదున్ని ఎకారకు 50 కేజీ ల ఎస్ ఎస్ పి (సూపర్), 1012 కేజీ ల యూరియా చల్లాడం ద్వారా వారి కొయ్యాలు 20 25 రోజుల్లో పూర్తిగా కుళ్లిపోయి తరువాత పంట కి మంచి పోషకాలు అందిస్తాయి.మరి అవశేషాలు కాల్చకుండా భూమిలో కలియ దున్నడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడేలా పర్యావరణ పరిరక్షణ ఉండేలా చేస్తుందని అన్నారు.రైతులంతా గమనించి వరి కొయ్యలు తగలబెట్టరాదని వారి కొయ్యలు తగలబెట్టడం వల్ల మంటల విపరీతంగా వ్యాప్తి చెంది అందుబాటులోకి రాకుండా పోయి అనేక విధంగా కరెంటు మోటార్ వైర్లు కాలిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా గమనించి వరి కొయ్యలు తగలబెట్టకూడదని ఏవో ప్రత్యూష తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష ,ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మైక్ సెట్

ఓదెల ప్రభాత వార్త



ఓదెల మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మైక్ సెట్ ఓదెల మండల మాజీ వైస్ ఎంపీపీ కీశే: పల్లె కుమార్ గౌడ్ (శిరీ) జ్ఞాపకార్థంగా సుమారు 20వేల విలువగల మైక్ సెట్ ను అతని చెల్లె పల్లె ధనలక్ష్మి అందించారు ఈ సందర్భంగా గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి ,గుడి చైర్మన్ ఐలి స్వామి, గౌడ సగం కమిటీ సభ్యులు గీత కార్మికులు మైక్ సెట్ అందజేసిన పల్లె ధనలక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఉపాధ్యక్షులు ముంజల మహేందర్ గౌడ్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ ఐలి స్వామి గౌడ్ డైరెక్టర్స్ చింతల పరశురామ్ గౌడ్ గట్టు అనిల్ గౌడ్ నాగపురి పైడిరాజ్ పోతుగంటి మహేష్ గౌడ్ మరియు సభ్యులు నాగపురి పెద్ద రవికుమార్ గౌడ్ ఐలి సత్యనారాయణ గౌడ్ కోటగిరి స్వామి గౌడ్ భూసారపు మొండి గౌడ్ భూసారపు అనిల్ గౌడ్ పల్లె రమేష్ గౌడ్ నాగపురి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మీలా నీతిమాలిన వ్యక్తిత్వం కాదు మా శ్రీధర్‌బాబుది

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య**

పాలకుర్తి ప్రభాత వార్త.



మీలా నీతిమాలిన వ్యక్తిత్వం మా మంత్రివర్యులు శ్రీధర్ బాబుది కాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీడి నగర్ మాజీ సర్పంచ్ సూరసమ్మయ్య పుట్ట మధుకర్ చల్ల నారాయణరెడ్డి లను ఉద్దేశించి అన్నారు. మంగళవారం బసంత నగర్ ప్రెస్ భవన్లో విలేకరులతో మాట్లాడుతూ సూర సమ్మయ్య మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ చల్ల నారాయణరెడ్డి లో మంతిని నియోజకవర్గానికి చీడపురుగులుగా మారారని ఆరోపించారు. హత్య రాజకీయాలకు నీతిమాలిన వ్యవహారాలకు వీరిద్దరూ పెట్టింది పేరని ఆయన ఆరోపించారు. నడిరోడ్డు పైన మీరు పాల్పడిన సంఘటన దేశవ్యాప్తంగా ప్రజలు గమనించి ఛీ కొట్టిన మీకు ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. ఆకాశమంత ఎత్తున శ్రీధర్ బాబు పైన మీరు ఎన్ని ఆరోపణలు చేసిన జనం నమ్మరని సురసమ్మయ్య పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లా అభివృద్ధి కొరకు శ్రీధర్ బాబు చేస్తున్న మంచి పనులను జీర్ణించుకోలేక నిదరపట్టగా మీ వక్రబుద్ధిని చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏనాడు కూడా రవ్వంత అవినీతికి పాల్పడని వ్యక్తిత్వం శ్రీధర్ బాబు శీను బాబు లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి వ్యవహారానికి ఒక హద్దు ఉంటుందని హద్దు మీరు వ్యవహరిస్తున్న మీ వ్యవహారానికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పే దానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సమ్మయ్య పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తలారి శంకర్ , ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్ ఇతర కాంగ్రెస్ నాయకులు శంకర్ బడుగు మహేందర్ అరకాల సతీష్ చిలగాని రాజేశం రమేష్, అంజి నాయక్ గోల్కొండ శంకర్ ఇస్లావత్ రాజేష్ సంపంగి లక్ష్మయ్య సంపంగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరుపై సంబురాలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ రుద్రంగి మండ లకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి మండలానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ తీసుకురావడం సంతోషకరమన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ వెళ్ళే యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా ట్రైనింగ్ ఇవ్వనుండటంతో వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ టెక్నాలజీ సెంటర్లో రెండేళ్ల కాల పరిమితి కలిగిన అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉంటాయని, అందులో 224 సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు. అడ్వాన్న్డ సీఎన్సీ మిషనింగ్ టెక్నీషియన్48, ఆర్టిసియన్ యూజింగ్ అడ్వాన్న్డ టూల్స్ 20, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫయర్48, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్40, మెకానిక్ ఎలక్ట్రానిక్ వెహికల్48, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్40 సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రుద్రంగిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరుకు కృషి చేసిన సీఎం. రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, దాసరి గంగారాజం, పిడుగు లచ్చిరెడ్డి, మహేష్, యాదయ్య, దువ్వాక గంగాధర్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గంజాయి అమ్మినా, కొన్నా చర్యలు తప్పవు

**- గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్**

**- సిఐ నిరంజన్ రెడ్డి**

మెటుపల్లి, ప్రభాతవార్త:



గంజాయి అమ్మినా, కొన్నా,సేవించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.మండలం లోని బండలింగాపూర్ క్రాసింగ్ వద్ద ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు గంజాయి తరలిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. మెటుపల్లి పట్టణానికి చెందిన లోకిని వంశీ, లోకిని విఘ్నేష్, కోయల్ కార్ రమేష్ అనే వ్యక్తులు నాందేడ్ నుండి మెటుపల్లి ప్రాంతానికి గంజాయి తీసుక వస్తుండగా..బండలింగపూర్ క్రాసింగ్ వద్ద మంగళవారం మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ సిబ్బంది తో కలిసి వాహనాలు తనికీ చేస్తుండగా పై ముగ్గురు యువకులను పట్టుకుని, వారి నుండి 220 గ్రాముల గంజాయి,మూడు సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకొని ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు తెలిపారు. మెటుపల్లి సర్కిల్ పరిధిలో మాదక ద్రవ్యాలు వాడినా, అమ్మినా, కొన్నా,సేవించినా కఠిన చర్యలు తప్పవని సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## నిందితుడికి 14 రోజుల రిమాండ్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని బట్టల గోదామును పెట్రోల్ పోసి నిప్పంటించిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్ ను విధించినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు వివరాల్లోకి వెళితే చొప్పదండి పట్టణానికి చెందిన గాలి పెల్లి కనకయ్య బట్టల గోదాములు కోడూరు శ్రీనివాస్ అనే వ్యక్తి ఈనెల 15న షట్టర్ కింద నుండి పెట్రోల్ పోసి నిప్పంటించారు గోదాంలో ఉన్న బట్టలు కాలిపోయాయి గోదాం యాజమాని గాలిపల్లి కనకయ్య ఈ నెల 16న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దర్యాప్తు చేసిన పోలీసులు ఎఫైర్ నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా కోడూరు శ్రీనివాస్ కు 14 రోజుల రిమాండ్ విధించారు బాధితుడు తనకు 5 నుండి 6 లక్షల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు

## దశలవారీగా పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కృషి

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:

దశలవారీగా పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 3, 10, 22 వ వార్డులల్లో మంగళవారం టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో కోటి 32 లక్షలతో సి.సి రోడ్లు, డ్రైనేజీ ల నూతన నిర్మాణాలను స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సి.సి రోడ్లు, డ్రైనేజీలు మంచినీటి సరఫరా వంటి మోలిక సదుపాయాలను విస్తృతంగా కల్పించేందుకు కృషి చేస్తానని, వచ్చే వేసవి నాటికి మంచినీటి కొరత కూడా లేకుండా, పట్టణ శివారు ప్రాంతాలకు నీరు అందించేందుకు అధికారులను అప్రమత్తం చేసినట్టు చెప్పారు. ఈ నెలలోగా పట్టణంలో చేపట్టబోయే పనులకు శంకుస్థాపనలు చేసి పనులను త్వరగా పూర్తి అయ్యేటట్లు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు ఉప్పు రాజు, గాదె మాధవి, భిక్షపతి, నూగిళ్ళ మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలకు స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరాగాంధీ

**ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు**

కోరుట్ల, ప్రభాతవార్త

దేశ ప్రజలకు స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరాగాంధీయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఇందిరాగాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పులమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 1959లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మొదలైన వారి ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ప్రజల హృదయాలతో చెరగని ముద్ర వేసిన మహనీయు రాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్, యూత్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి మ్యాకల



నర్సయ్య, కౌన్సిలర్ జిందం లక్ష్మీ నారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, మాజీ కౌన్సిలర్ సోగ్రాబీ, ఎఆర్.అక్బర్, నేమూరి భూమయ్య, చిట్యాల లక్ష్మీనారాయణ, చింత రూపాలత, అశోక్, లింబాద్రి, రియాజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## అశ్రునయనాల మధ్య మాజీ సర్పంచ్ అంత్యక్రియలు

కోరుట్ల, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు అనుచరుడు, మాజీ సర్పంచ్ బాస భూమయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూమయ్య పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమయ్యకు తన తండ్రి రత్నాకర్‌రావు ఉన్న అనుబంధాన్ని ఎంతో గొప్పదన్నారు. 40ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ సేవలందించారని నీటి సంఘం ఛైర్మన్‌గా, గ్రామ సర్పంచ్‌గా చేసిన సేవలు, కృషి మరువలేనివన్నారు. కాంగ్రెస్ నాయకులు మిచ్చమ్మ చారిటబుల్ నిర్వాహకులు జెఎన్.వెంకట్ ఫోన్ ద్వారా భూమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ అంత్యక్రియల్లో నాయకులు సత్యంరావు, కొంతం రాజం, తిరుమల గంగాధర్, నాగభూషణం, కటుకం రాజేశం, నబీ, నర్సయ్య, ఖాజాబీ, రవీందర్‌రెడ్డి, చిట్టిబాబు, గంగాధర్, రమేష్, రాజేందర్, వెంకటేష్, లచ్చన్న, నసీర్, రసత్ పాషా, రాజేశం, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మీ ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు స్థానిక వార్డు ప్రజలకు కళ్యాణలక్ష్మీ ద్వారా చెక్కుల మంజూరీ చేయించడం జరిగిందని, వారి స్థానిక వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, నాయకులు ఒలెపు రాజేష్, మహేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకులు ఇందిరా గాంధీ

ముత్తారం, ప్రభాతవార్త.



దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకులు దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరానితనం, పేదరికాన్ని నిర్మూలించడం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బియ్యాని శివ కుమార్, తూటి రఫీ, గాదం శ్రీనివాస్, కొలిపాక నగేష్, బక్కతట్ల వినీత్, సింగనవేన సమ్మయ్య, బుర్ర రవీందర్, బుర్ర కృష్ణ, తిప్పని వెంకటేశం, లక్కిరెడ్డి నర్సింహా రెడ్డి తదితరులున్నారు.

## ఎల్ఓసి చెక్కు అందించిన ఎమ్మెల్యే

మెటుపల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెటుపల్లి పట్టణానికి చెందిన పి. కళావతికి మంజూరైన రూ.75,000 విలువగల ఎల్ ఓ సి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు సోమిడి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త



గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మునుగూరి హన్మంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్స్, సరిపడ చెప్పులు సభ్యులు నూనెలు ఇవ్వాలని కారబర్లను సహాయ కార్యదర్శిగా అక్టోబర్ 3న వినతిపత్రం అందజేసినా ఇప్పటి వరకు పంచాయితీలో ఉన్న పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. జీఓ నెంబర్ 51ని సవరించాలని, మల్టీ పవర్స్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరిలు అన్నింటిని యథావిధిగా కొనసాగించాలన్నారు. విధి నిర్వాహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ. 10లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. ఈ సమస్యలతో పాటూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సాయిలు, సతీష్, శ్రీగాద దేవదాసు, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త




నవంబర్ 19న ప్రపంచ టాయిలెట్ల దినోత్సవ వేడుకలను కోరుట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక పబ్లిక్ టాయిలెట్స్ వద్ద నిర్వహించారు. ఈ సందర ్భంగా కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు 30మంది బస్టాండ్ వద్ద టాయిలెట్స్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పట్టణ ప్రజలతో పాటూ పరిసర గ్రామాల ప్రజలు పబ్లిక్ టాయిలెట్స్‌ను ఉపయోగించుకోవాలని, కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరారు. అనంతరం పబ్లిక్ టాయిలెట్స్‌ల వద్ద ఉండే కేర్‌టేకర్‌లను కమీషనర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్, ఆటో యూనియన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబటి వెంకటి అకాల మృతి పట్ల సంతాపం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ అంబటి వెంటి న్యాయవాది అకాల మృతి పట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటి లాంటి మంచి మిత్రున్ని కోల్పోయానని ఆయన కుటుంబానికి అండగా నిలువాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్‌రావు, సుతారి శ్రీనివాస్, కోశాధికారి చిలువేరి రాజశేఖర్, న్యాయవాదులు ముబీన్‌పాషా, చావ కిశోర్, శ్రీనివాస్, ఆడెపు వినోద్, రమేష్, ప్రేమ్‌కుమార్, ఫసియొద్దీన్, శ్రావణి, ఉమ, భరత్, నరేష్, రోజారాణి, నవీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా దుమ్మా కొడుతున్న ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బంది సస్పెండ్

**- సస్పెషన్ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్**

ముత్తారం, ప్రభాతవార్త.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు గుమ్మా కొడుతున్న ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సస్పెన్షన్ వేటు వేశారు. మంగళవారం ముత్తారం పర్యటనలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయాన్ని ఉదయం 11.30గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. దీంతో బయోమెట్రిక్, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించగా, ఆ ఆరుగురు సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు గైర్హాజరవుతున్నారని గమనించిన కలెక్టర్ వారికి మెమోలు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యం ప్రదర్శించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముత్తారం మండల ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి.ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వి.నరేష్, కార్యాలయ సబ్ ఆర్డినేట్ ఎండి.ఫయాజ్, ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బందిగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్, ఫయాజ్, జైపాల్‌లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు**
**రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కృషి**
**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి**

**జగిత్యాలబ్యూరో,ప్రభాతవార్త :**

రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం నాడు జరిగిన జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ,ప్రాథమిక వ్యవసాయ సంఘాల కార్యదర్శులు వ్యవసాయ అధికారులతో జరిగిన సమావేశంలో విత్తన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యకలాపాలను ముమ్మరం చేయనట్టు ఆయన తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందించే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ సహకార సంఘాలు ప్రోత్సహించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ రాష్ట్ర తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రాచుర్యం కల్పించాలన్నారు.వ్యవసాయ రంగంలో విత్తనా లదే కీలక భూమిక అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయినా తెలంగాణ సీడ్స్ విత్తనాలు రైతాంగానికి అందించడంలో సహకార సంఘాలు



తోడ్పాటునందించాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మాట్లాడుతూ టిఎస్ సీడ్స్ విత్తనాల విక్రయానికి డిసిఎంఎస్‌లు తమ వంతు తోడ్పాటునందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్టబల్ బర్నింగ్ నష్టాలు ప్రత్యామ్నాయాలపై పలు సూచనలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ గ్రామాల రైతులకు పంట వ్యర్థాలు దహనం నష్టాలు ప్రత్యామ్నాయాలపై రైతులకు పలు సూచనలు చేసిన రూరల్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎ.తిరుపతి నాయక్ పంట కోసిన తర్వాత మిగిలిపోయిన పంట వ్యర్థాలు గడ్డిపొట్టు వంటి అవశేషాలను ఉద్దేశపూర్వకంగా నిప్పు అంటించడం ఈ పద్ధతిని రైతులు తమ పొలాలను లేదుపం సీజన్కు త్వరితగతిన సిద్ధం చేయడం కొరకు అనుసరిస్తారు ఇది భూమి తయారికి వేగవంతమైన పరిష్కారాన్ని అందించినప్పటికీ దీని వల్ల వాతావరణంలోకి వివిద కాలుష్య కారకాలను విడుదల చేస్తుంది. పలురకాల నష్టాలు ఈ తలెత్తున్నాయి.అవి వాయు కాలుష్యం ఈ ప్రక్రియ పార్టిక్యులేట్ మ్యాటర్ కార్బన్ డైయాక్సైడ్ మీథేన్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను విడుదల చేయడం ద్వారా శ్వాసకోస ఇబ్బందులు మొలకలను కాల్చడం వల్ల భూతాపం మరింత తీవ్రతరం అయి నేల ఆరోగ్యంపైన ప్రభావం పడి నేలసారం తగ్గుతుంది అని కాలిన పొలాల నుండి బూడిద వలన నీటి వనరులను కలుషితం అవుతాయని ఇష్టం చేకూరుతుందని



తెలిపారు.ఎరువుల వాడకం ధరను తగ్గించువచ్చు అని బెట్టాలో కాల్చడం వలన బయోచార్‌గా మార్చడం దీర్ఘకాలిక రకాలను వాడడం వంటివి రైతులకు అవగాహన కలిగేలా చేయడం వల్ల దుష్ప్రభావాలను కొంత మేరకు తగ్గించవచ్చు అని తెలిపారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ప్రభుత్వ విప్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండలానికి చెందిన వారు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన సిరికొండ శ్రీనివాస్,గోవిందుపల్లి గ్రామానికి చెందిన సైండ్ల దామోదర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో గాయపడి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.వెంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి,మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ అవునూరి శ్రీధర్,మాజీ వార్డు సభ్యులు సిరికొండ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ ఆమె చూపించిన నాయకత్వం,దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు,జేరిపోతుల కొమురయ్య,కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాపల్లి గంగన్న,నేరెళ్ల మహేష్,గురిజెల బుచ్చిరెడ్డి,చిర్ర దిలీప్,తూర్పాటి అంజన్న,మాజీ సర్పంచులు,ఉపసర్పంచులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన బీఆర్ఎస్ నూతన అధ్యక్షులు

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల నూతన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల సుమన్ మండల నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఎల్.రమణను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నూతన అధ్యక్షుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన అధ్యక్షుడు సుమన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి బీర్‌పూర్ మండలంలో పూర్వ వైభవం తీసుకొస్తానని స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాలు సాధించేలా కృషి చేస్తామని స్థానిక నాయకులతో కలిసి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొలుముల రమణ,మెరుగు రాజేశం,మాజీ సర్పంచ్ రవీంధర్,సుధాకర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా నమోదు చేయించుకోవాలి

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం రూరల్ తక్కళ్లపల్లి గ్రామంలో జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అక్టోబర్ 15 నుండి జనవరి 15 వరకు కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాయోజన పథకాలు గ్రామ స్థాయిలో నమోదు చేస్తున్న తరుణంలో జిల్లా పరిధిలో 18 సంవత్సరాలు నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు గల కలిగి ఏదేని బ్యాంక్ లేదా పోస్టాపీసులో ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ యొక్క భీమా నమోదు చేయించుకోవాలని సూచించారు.గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ నమోదు చేయించడం జరిగింది.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుష్ప విఓఏ లత,బిసి పాయింట్ నిర్వాహకులు సిద్దు సతీష్‌రెడ్డి శారద వివిధ మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ప్రజా విజయోత్సవ సభకు తరలిన జగిత్యాల స్వశక్తి సంఘాల సభ్యులు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్,అర్బన్ మండల మహిళా స్వశక్తి సభ్యులు వరంగల్‌లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు జగిత్యాల జిల్లా నుండి మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు తరలివెళ్లారు.వారు ప్రయాణించే బస్సుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా నుండి ఎంపిక చేయబడిన 9 మండలాల నుండి మహిళా సంఘాల సభ్యులు సమాఖ్య అధ్యక్షురాళ్లు మారు సత్తవ్వ,దేశవేని గంగ భవాని పలువురు మహిళా సంఘాల సభ్యులు సభకు తరలివెళ్లడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాలోని జిల్లా సమాఖ్య భవనాలకు 5 కోట్ల చొప్పున మంజూరి చేసిన సందర్భం,మహిళ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లోన్ భీమా ప్రమాదభీమా బ్యాంక్ లింకేజీ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే పలు కార్యక్రమాలు చేపట్టడం లాంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బంది,మండల అభివృద్ధి అధికారులు పర్యవేక్షణలో సభ్యులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ వైద్య శాఖ రవాణా శాఖ ఐకెపి ఎపియం సిసిలతో కలిసి సమావేశానికి వెళ్లి రావడానికి ఏర్పాట్లు చేయడం సరికాదని అన్నారు.ఎపిడి చరణ్‌దాస్,యంపిడివో రమాదేవి డిపిఎంలు మనిక్‌రెడ్డి,వెంకటేష్,హెచ్ఆర్ ఎపియం ఎ.శ్రీనివాస్,మండల ఎపియం వి.గంగాధర్,సిసిలు పి.గంగారాం,రవీంధర్,మరియ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ప్రజలు సహకరిస్తేనే పట్టణం అభివృద్ధి అవుతుందని,ధర్మపురి పట్టణాభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ అన్నారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగిందని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ వంతు చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా దుకాణదారులు తమ సామాగ్రిని రోడ్డుపై పెట్టుకొని విక్రయించకుండా మార్కింగ్ లైన్ గీయడం జరిగిందని,మార్కింగ్ లైన్ దాటకుండా దుకాణదారులు చూడాలని లేనిచో వారిపై ఫైన్ విధించడం జరుగుతుందని హెచ్చరించారు.అలాగే వారు విక్రయించే సామాగ్రిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్‌చేసి ఇస్తున్నారని భక్తులు ప్లాస్టిక్ కవర్లను గోదావరి తీరంలో పడేయడంతో తీరమంతా కలుషితం అవుతుందని అలాగే రోడ్లపై పడేసిన ప్లాస్టిక్ కవర్లను పశువులు తినడంతో అనారోగ్యానికి గురవుతున్నాయని,ఎట్టి పరిస్థితుల్లో ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని సూచించారు.కుక్కల బెడద తీవ్రంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని కుక్కలను సైతం తరలించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇంటింటా సమగ్ర సర్వే ఇప్పటి వరకు 91.26 శాతం పూర్తి అయిందని,ఎవరైనా సమాచారం అందించిన వారు ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తమ సమాచారాన్ని కార్యాలయానికి వచ్చి తమ సమాచారాన్ని ఇవ్వవచ్చని పేర్కొన్నారు.సందర్భంగా ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ గంగాధర్,సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్,సిబ్బంది ఉన్నారు.



# అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు జువ్వాడి

**కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు షేక్ మొహమ్మద్**



మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త: నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు జు వ్వాడి నర్సింగ రావు అని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు షేక్ మహమ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం ఎల్లకాలం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే నాయకుడు జువ్వాడి నర్సింగరావు అని అన్నారు. పేద ప్రజలకు అనారోగ్యంతో బాధ పడు తున్న నియోజక వర్గం లోని ఎన్నో కుటుం బాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నిరుపేద ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారన్నారు. రైతుల కోసం నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం కోసం ఎన్నో పాదయాత్రలు చేశారన్నారు. ముస్లిం మైనార్టీలకు చెందిన వెల్లుల్ల రోడ్డు గల ఖబ్రస్తాన్ కబరస్థాన్ అభివృద్ధి పనులకు 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు. త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. పెండింగ్లో ఉన్న షాది ఖానా ఉర్దూ మీడియం స్కూల్ బిల్డింగ్లకు పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు సహాయంతో త్వరలోనే పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ మొహమ్మద్ అన్నారు.

# దుర్గమ్మ కాలనీ వరకు స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

. మల్లాపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలో స్థానిక పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న దుర్గమ్మ కాలనీలో సుమారు 200 కుటుంబాలు నివసిస్తుంటాయి కాలనికి వెళ్లే దారిలో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని మంగళవారం రోజున ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి కాలనీ వాసులు వినతి పత్రం అందజేసారు. గత కొన్ని సంవత్సరాలుగా దుర్గమ్మ కాలనీకి వెళ్లే దారిలో స్ట్రీట్ లైట్ లేకపోవడం వలన రాత్రులు కాలినడకన వచ్చేవారికి కుక్కల బెదదతో కాలనీకి రావాలంటే భయం భయంగా ఉంది. కాలనీ గ్రామానికి దూరంగా ఉండటంతో ప్రతి అవసరానికి గ్రామంలోకి రావడం తప్పదు స్ట్రీట్ లైట్ లేక చీకట్లో చాలా ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు దుర్గమ్మ కాలనీ వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బండి లింగస్వామి గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు మంగళవారం పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. అనంతరం ఆమె చేసిన సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి , ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కోఆప్షన్ మార్గం గంగాధర్ ,యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, పొట్ట రాజేశ్వర్, ముఖిమ్, సల్మీ, బత్తుల భరత్ ,నరేష్, పొట్ట ప్రేమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ రేకుర్తి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఇబ్రహీంపట్నం క్లబ్ అధ్యక్షుడు శాంత భూషణ్, రేకుర్తి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 92 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 36 మందిని ఆపరేషన్ కి ప్రత్యేక బస్ లో రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ బొనగిరి భూమేష్, ఉపాధ్యక్షులు కోటగిరి రమేష్, మాజీ అధ్యక్షులు నెమురి సత్య నారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, నోముల రంజిత్ రెడ్డి, సభ్యులు అరె రమేష్, అలిశెట్టి మోహన్, రెబ్బాటి రాజశేఖర్, అంకతి భరత్, గూడూరు శ్రీకాంత్ నాయకులు అంకతీ రాజన్న, పెంట లింబాద్రి, దెసెట్టి రాజారెడ్డి, వైద్య సిబ్బంది సుజాత, ఆశావర్కర్ బాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి,పిఎంపి కార్యవర్గం ఎన్నిక

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం ఆర్ఎంపి, పిఎంపి నూతన కార్యవర్గం ఏర్పాటు మంగళవారం జరిగింది. మండల కేంద్రంలోని ధర్మస్వామి కళ్యాణ మండపంలో ఆర్ఎంపి పిఎంపీలు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తరి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా వేమూరి శ్రీధర్, కోశాధికారిగా గూడ రమేష్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకొని కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెంట లింబాద్రి, బోడి రాజయ్య, దాసరి గంగ నరసయ్య, వడ్నాల రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఇందిరా గాంధీ గారి విగ్రహానికి పాలాభిషేకం చేసి , పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఇందిరా గాంధీ భారత దేశ మొదటి మహిళ ప్రధానిగా చేయడమే కాకుండా ఎన్నో శక్తి వంతమైన నిర్ణయాలను తీస్కొని ఉక్కు మహిళగా పేరు గడించారని, ఎన్నో సంస్కరణలు చేసి ఆర్థిక ప్రగతిని ముందంజలో నిలిపారని, గరీబ్ హటావో నినాదం ఇచ్చి పేద ప్రజలకు అండగా నిలిచారని నాయకులు వారి సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు మగ్గిడి నంద కిషోర్, సేవాదళ్ అధ్యక్షుడు గూడ సొల్లు ముత్యం రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కొడిమ్యాల దీపక్ రాజ్, బైండ్ల శ్రీకాంత్ ,దాసరి మోహన్, నల్లూరి సాగర్, కనుక దినేష్, జయకర్ రెడ్డి, నర్సయ్య రామంజనేయులు, పరమేష్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## తెలంగాణ ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త :



కోరుట్ల నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఆర్ బి హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉత్సవాల ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్ జిల్లా గౌరవ సలహాదారులు డాక్టర్ ఆనంద్ బాబులు పాల్గొన్నారు . రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో మొదటి అంశం బిసి రిజర్వేషన్ కుల గణన సంపూర్ణంగా పూర్తి చేసి బీసీలకు రిజర్వేషన్ పెంచాలని ముదిరాజులకు జనాభా తగ్గట్టుగా వాటా ఇవ్వాలని రాబోవు సంస్థ గత ఎన్నికల్లో 42 శాతం బీసీలకు కేటాయించాలని అభయహస్తములు పేర్కొన్న హామీ ప్రకారం ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చి తక్షణమే దాని బీసీ ఏ లో చేర్చాలని అన్నారు అలాగే ముదిరాజులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధి కేటాయించాలని ఇప్పుడు సర్వే నిర్వహిస్తున్న కులగణలో ముదిరాజులకు ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు నవంబర్ 21న దశాబ్ద ఉత్సవాల పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పట్టణాలలో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని అదేవిధంగా ముదిరాజులు సంబరాలు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్, జిల్లా గౌరవ సలహాదారు డాక్టర్ ఆనంద్ బాబు, కౌన్సిలర్ యామ రాజయ్య న్యాయ సలహాదారులు వెలుమల రాంబాబు మారంపల్లి శ్రీనివాస్ చిట్యాల లక్ష్మణ్ , చేగుంట శ్రీనివాస్ ,పాతర్ల విజయ్, నేమురి లక్ష్మణ్, తోకల సత్యనారాయణ, దండవేణి రాజేందర్ ,చిన్నయ్య, బోయిన హనుమాన్లు, సాగర్, రమేష్ ,మారంపల్లి సాయన్న, సురేష్ రాజన్న ,నరసయ్య జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే గడువు పొడిగించాలి

**-టీ .జీ .యు .యస్. జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవర్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గడువును పొడిగించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్య క్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ ప్రభుత్వానికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఎన్యు మరేటర్లకు ఒక్కో కుటుంబానికి 75 అంశాలతో కూడిన ప్రశ్నావళితో దాదాపు 100 గడులను కోడ్ రూపంలో మార్చి పూరించేందుకు చాలా సమయం పడుతున్నదన్నారు. సెలవు రోజుల్లో సర్వే చేసిన ఎన్యుమరేటర్లకు సంపాదిత సెలవులు మంజూరుచేయాలని, సర్వేలో పాల్గొన్న వారి వేతనాన్ని దృష్టిలో పెట్టుకొని రెమ్యునరేషన్ విడుదల చేయాలని కోరారు.సర్వే వల్ల ప్రజలకు చాలా అపోహలు ఉన్నందున వారికి అవగాహన కల్పించి సమాచారాన్ని సేకరించడం వల్ల చాలా ఆలస్యం అవుతున్నందున సర్వే గడువును పొడిగించాలని కోరారు.

# అంబానీ ఆదానీల కోసమే బీజేపీ హిందుత్వ సిద్ధాంతం

**-ఆ సిద్ధాంతం అసలైన హిందువులకు ఐదు పైసల మేలు చేయదు - 6 గ్యారంటీల అమలు ఐక్యంగా ఉద్యమించండి -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బిజెపి హిందుత్వ సిద్ధాంతం కేవలం ఆదానీ అంబానీ వంటి అగ్రవర్ణాల ప్రయోజనాల కోసమేనని అసలైన హిందువులకు ఐదు పైసలు మేలు జరుగుతలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం సిపిఐ ఎం రాజన్న సిరిసిల్ల జిల్లా మూడవ మహాసభల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో ఆర్డిఓ ఆఫీస్ నుండి బివైనగర్ షాది ఖానా వరకు ఎర్రజెండాలు తో, డప్పు చప్పుళ్ళు , బోనాలు బతుకమ్మలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. షాది ఖానాలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఆడుతున్న మతోన్మాద దుష్టపన్నాగాలను ప్రజలు తిరస్కరించాలని ప్రజాస్వామ్య లౌకిక శక్తుల ను బలపరుస్తూ దేశ సమైక్యత సమగ్రతల కోసం మతసామరస్యం కోసం దేశ ప్రజలు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు .పదేళ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు10 పైసల మేలు చేయలేదన్నారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ యువతరాన్ని మభ్యపెట్టి కోట్లు దండుకొని మోసగించిందన్నారు 2021 నాటికి రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ చట్టం చేస్తామని నాడు ప్రకటించి రైతు మెడలో ఉరితాలు వేసే మూడు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను మోసగించిందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మికుల పొట్టలు కొడుతుందన్నారు .ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ ప్రజలను మభ్యపె డుతున్న బిజెపి దేశంలో మతోన్మాదం మనువాద ఎజెండాను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కోరుకుంటున్నారు రా ష్ట్రాల హక్కులను కాలరాస్తు ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది అన్నారు. బిజెపి 10 ఏళ్ల పాలనలో దేశం జిడిపి బాగా దిగజారింది అన్నారు. ప్రపంచ ఆకలి సూచిలో 111వ స్థానంలో నిలబడిందన్నారు మానవాభివృద్ధిలో 107వ స్థానంలో ఉంది అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాల వల్ల మనిపూర్ రాష్ట్రం నేటికి మండుతూనే ఉందని మానవ మారణ హోమం జరుగుతుందని అన్నారు. చైనా అధ్యక్షుడు తో చెట్ట పట్టాలు వేసుకుంటూ ఫోటోలు దిగుతున్న నరేంద్ర మోడీ చైనా వస్తువులు బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో కమ్యూనిస్టులకు సాను కూల పరిణామాలు సంభవిస్తున్నాయన్నారు శ్రీలంక పార్లమెంటులో కమ్యూనిస్టులు విజయంక మోగించారని చెప్పారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలలో ఆర్టీసీ బస్సు లో మహిళలను ఎక్కించే ఒక్క గ్యారెంటీ మాత్రమే సంపూర్ణంగా అమలు చేస్తున్నాడని రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేసేందుకు గత ప్రభుత్వాడుగుజాడల్లోనే నేటి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు లఘు చర్ల రైతుల పోరాటంలో న్యాయం ఉందన్నారు తీవ్ర నిర్బంధం పెట్టి రైతులపై ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు అన్నారు. కలెక్టర్ పై దాడిని తమ పార్టీ ఖండిస్తుందన్నారు కానీ ఆ పేరిట అమాయక రైతులను దళితులు గిరిజనులు బలహీనవర్గాలపై పోలీసు నిర్బంధం పెరుగుతుందన్నారు రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ విధానాలను పక్కనపెట్టి వ్యక్తిగత దూషణలతో పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అట్టడుగు ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడుతుందన్నారు సిరిసిల్ల జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమం బలహీనంగా ఉన్నప్పటికీ బలమైన పోరాటాలు నిర్మించింది అన్నారు కార్మికుల పోరాటం ద్వారా వారి పెండింగ్ బకాయిలు విడుదల చేసేలాగా ప్రభుత్వాన్ని కదిలించిందన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటం నిరవధికంగా సుమారు రెండు నెలల పాటు కొనసాగించి 950 మంది నిరుపేదలకు పట్టాలు రావడానికి సిపిఎం నడిపిన పోరాటాల ఆదర్శం అన్నారు. జిల్లాలో పోడు భూముల పోరాటాన్ని సిపిఎం నిర్వహించిందని పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారా మతోన్మాద శక్తులను మరొక వైపున నియంతృత్వ ప్రజాస్వామ్య శక్తులను ఓడించాలన్నారు . ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలను పునరుద్ధరించాలని గత ప్రభుత్వ నియంతృత్వ విధానాలను పై నాడు పోరాడిన రేవంత్ రెడ్డి నేడు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. రైతు రుణమాఫీ అసంపూర్ణంగా అమలైందని రుణాల మాఫీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలన్నారు ఆరోగ్యారంటీల అమలు కోసం ప్రజా ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి జవ్వాజి విమల గన్నేరం నరసయ్య కోడం రమణ మల్లారపరుణ్ కుమార్ ముక్తి కాంతా అశోక్ ఎర్ర వెల్లి నాగరాజు గురిజాల శ్రీధర్ సూరం పద్మ మల్లారపు ప్రశాంత్ శ్రీరామ్ సదానందం పట్టణ కార్యదర్శి అన్నదాసు గణేష్ ప్రజా సంఘాల నాయకులు మల్యాల నర్సయ్య, సిరిమల్లె సత్యం, గుండు రమేష్, సురేష్, గాంతుల మహేష్, మంద అనిల్ ,కూర రాకేష్, మనోజ్, రమేష్ చంద్ర ,నక్క దేవదాస్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేద్దాం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త :



వేములవాడలో బుధవారం 20వ తేదీన జరిగే సీఎం భారీ బహిరంగ సభను, రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమాల ప్రారంభోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ పత్రిక సమావేశంలో వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి గ్రామ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వేములవాడలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు తంగళ్ళపల్లి మండల కేంద్రం నుండి ఉదయం 9 గంటలకు భారీ ర్యాలీతో బహిరంగ సభ స్థలికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏం సి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు మచ్చ శ్రీనివాస్,పెద్దూరి తిరుపతి, శ్రీకాంత్ గౌడ్, మునిగేల రాజు,సుద్దాల కరుణాకర్, గణేష్, పరశురాములు, మోర లక్ష్మీరాజ్యం, సత్యనారాయణ రెడ్డి, లింగాల భూపతి, ప్రశాంత్, నిహారిక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలు ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిరా గాంధీ పాలన అని అన్నారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలలో ఉక్కు మహిళగా మాత్రమే కాకుండా తన పాలన దక్షతతో పేరుగాంచిన వీర వనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుపరిచారని అన్నారు. ఇందిరాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఇందిరమ్మ కాలనీలో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులైన లబ్ధిదారులకు సుమారు మూడు లక్షల 70 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏం సి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు మచ్చ శ్రీనివాస్,పెద్దూరి తిరుపతి, శ్రీకాంత్ గౌడ్, మునిగేల రాజు,సుద్దాల కరుణాకర్, గణేష్, పరశురాములు, మోర లక్ష్మీరాజ్యం, సత్యనారాయణ రెడ్డి, లింగాల భూపతి, ప్రశాంత్, నిహారిక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో బోధించారు. అనంతరం కరెస్పాండెంట్ నాగుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి బావి భారత నిర్మాతలు అని తెలిపారు. ఉపాధ్యాయులుగా పాల్గొని వారి యొక్క అనుభవాలు తెలియజేశారు. కరస్పాండెంట్ గా ఈ. ఆకాష్ , ప్రధానోపాధ్యాయులుగా ఎం. సాత్విక మరియు ఇతర 36 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులను నిర్వర్తించారు. ఇందులో పాల్గొన్న వారికి ప్రథమ ద్వితీయ మరియు ప్రోత్సాక బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

చందుర్తి నవంబర్ 19 ప్రభాత వార్త



భారతదేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను చందుర్తి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళ వారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి భారతదేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు, ఇందిరా గాంధీ ఆసియా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గోట్టే ప్రభాకర్, దారంచంద్రం, చంటి ఏసుదాసు, బాణాల రవీందర్ రెడ్డి, వట్టిమల్ల రవి, చంటి ప్రసాద్, డిష్ రవి, దెబ్బటి కిషన్, శంకర్, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి నవంబర్ 19 ప్రభాతవార్త

చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన మరుపాక పద్మకు 18,000 రూపాయలు. సత్తయ్య కు 37,500 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సహకారంతో ఈ చెక్కులు మంజూరు కావడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జవ్వాజి నాగరాజు నాయకులు ఏ గోళం శ్రీనివాస్ గౌడ్, బొంత సురేందర్ రావు, బొడిగే అనిల్ గౌడ్, రాధారావు రాజు, స్వామి, సనుగుల రాజు, బొల్లిపెల్లి చిరంజీవి, సతీష్, సాయి, శేఖర్ యాస సుదర్శన్, మల్లేశం గౌడ్, వినోద్, పర్శరాములు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ.. బహిరంగ సభను విజయవంతం చేయాలి

**రాజ్యాంగాన్ని రక్షించాలి.. టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి**



**జమ్మికుంట (హుజూరాబాద్ అర్బన్), ప్రభాతవార్త:** దేశంలో మనువాదుల నుండి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రతి భారత పౌరునిపై ఉందని, ప్రదాని మోడి రాక్షస పాలనలో దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని, రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా దళితజాతి ఢిల్లీకి నవంబర్ 26వ తేదికి కదలిరావాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ మంగళవారం విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. అంతకుముందే రాష్ట్ర దళిత నాయకులతో కలిసి, చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను విడుదల చేసారు. అనంతరం రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ ప్రీతం నాయకత్వంలో చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని సంపత్ పిలుపునిచ్చారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని, చలో ఢిల్లీ తాల్కాటొర స్టేడియంలో జాతీయ కాం గ్రెస్ ఎస్సి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరపతలపెట్టిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖార్గే, కొప్పుల రాజు, రాజేష్ లిలోతియా ముఖ్య నేతలు పాల్గొంటారని సంపత్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ,గ్రామాల నుండి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా గడిచిన 10 సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడి పాలనలో ఎస్సి, ఎస్టి బిసి మైనార్టీల మీద అనేక దాడులు, మతతత్వవాదులు చేస్తుంటే మోడి బిజెపి ప్రభుత్వం వారిని కాపాడుతూ వస్తుందని, గత కొన్ని నెలల నుండి భారతరాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలని, కుట్రతో ప్రజాస్వామ్యవాదులపై కేసులు పెట్టి, అనేక మందిని జైళ్లకు పంపించడం జరిగిందని సమావేశంలో సంపత్ ఆరోపించారు. ప్రధాని మోడి ఏ రాజ్యాంగం ద్వారానైతే ప్రధాని మంత్రి అయ్యారో..? అదే రాజ్యాంగాన్ని నీరు గార్చడానికి ఎన్‌డిఏ ప్రభుత్వం కుట్రలు పొందుతుందని, బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోయాయని రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ విలేకరుల సమావేశంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ప్రశ్నించిన దళితులపై హీనంగా బట్టలు ఊడదీసి నగ్నంగా ఎంతో మందిని హత్య చేయిస్తున్నారని సంపత్ ఆరోపించారు. నేరస్తులకు బిజెపి ప్రభుత్వం మోడి నాయకత్వంలో కుట్రలు పొందుతూ నేరస్తులకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. మోడి ప్రభుత్వ పాలనలో దళితులపై జరుగుతున్న కుట్రలను భారత ప్రజలు పసిగట్టారని, దేశవ్యాప్తంగా ప్రజలంతా ఒకతాటిపైకి వచ్చి, మోడి ప్రభుత్వంపై ఉద్యమం చేయకుంటే రానున్న రోజుల్లో పూర్తి స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, మహిళలు రోడ్డుపై తిరగలేని ప్రమాదం ఏర్పడుతుందని, అనేక సర్వేలు ఇప్పటికే వెల్లడిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైన అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతులై మోడి ప్రభుత్వంపై దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాలని రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ పిలుపునిచ్చారు.

# ఘాట్ రోడ్డు నిర్మాణ పనులకు మోక్షం ఎప్పుడో..?

**- రాములోరిని దర్శించుకునే భాగ్యం కలిగేనా ?**

**- నామమాత్రంగా పనులు చేపట్టి వదిలేసిన కాంట్రాక్టర్**



**కొనరావుపేట, ప్రభాతవార్త:** మూడేళ్ల క్రితం ప్రారంభించిన ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు నేటికీ పూర్తి కాలేదు. ఈ పనులు పూర్తయితే మూలవిరాట్‌ను దర్శించుకోవడానికి వాహన సౌకర్యం ఏర్పడుతుందని భావించిన భక్తులకు నిరాశ తప్పడం లేదు. నిధులు మంజూరైన పనుల్లో నిర్లక్ష్యం చూపడంపై విమర్శలు గుప్పుమంటున్నాయి. కొనరావుపేట మండలం మామిడిపల్లిలోని శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని 2004లో వేములవాడలోని రాజన్న ఆలయం దత్తత తీసుకోవడంతో అప్పటి నుంచి రాజన్న ఆలయ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుంది. మూడేళ్ల క్రితం ఆలయ ముఖ ద్వారం నుంచి ఆర్అండ్‌బి రోడ్డు వరకు 13లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేశారు. అదే సమయంలో గుట్టపైన ఉన్న మూలవిరాట్ ఆలయం వరకు రోడ్డు నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ.10కోట్లు మంజూరు అయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కేవలం మార్గంలో చదును చేయించి నామమాత్రంగా పనులు చేపట్టి, మధ్యలో వదిలేశాడు. దీంతో ఏడాది కాలంగా రోడ్డు నిర్మాణం పనులు నిలిచిపోయాయి. గత ఏడాది మాఘ అమావాస్య జాతర నాటికి పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో రోడ్డు సౌకర్యం లేక గుట్టపైకి వెళ్లడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా గుట్టపై ఉన్న రాములోరిని దర్శించుకునే భాగ్యం కలిగేనా అని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

**- 1100 అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు**

**- కేటాయించిన విధులను అప్రమత్తతతో నిర్వహించాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - బందోబస్తుపై దిశానిర్దేశం**



**వేములవాడ, ప్రభాతవార్త:** సిఎం రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందితో సిఎం పర్యటనకు బందోబస్తుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి 1100 మంది అధికారులు, సిబ్బందితో సిఎం పర్యటనకు బందోబస్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులను పూర్తి అప్రమత్తతో నిర్వహించాలని, ఐడి కార్డులను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెలికాప్టర్ వద్ద విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది మరింత అలర్ట్‌గా ఉండాలని, ఎవరినీ కూడా హెలికాప్టర్ వద్దకు రానివ్వద్దని సూచించారు. కేటాయించిన ప్రాంతంపై పూర్తి అవగాహన కలిగి చేయాల్సిన డ్యూటీ తెలిసి ఉండాలని అన్నారు. ఏదైనా సందేహం ఉంటే అధికారులను అడగాలని సూచించారు. కార్యక్రమంలో వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులున్నారు.

# 1503 రైతులకు రూ.5కోట్ల 91లక్షల పైగా బోనస్ చెల్లింపు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 1503 మంది రైతుల నుంచి లక్ష 18వేల 260 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91లక్షల 30వేల 600 రూపాయల బోనస్ చెల్లించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్న రకం ధాన్యం ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నామని, ప్రతి క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని, ఈ నెల 14 నుంచి 18 వరకు మొత్తం 1503 రైతుల నుంచి లక్ష 18వేల 260 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91లక్షల 30వేల 600 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు.

# విత్తన శుద్ధి కర్మాగారాన్ని త్వరగా పూర్తి చేయాలి




**విత్తనాలు నాణ్యతతో తక్కువ ధరలో అందజేస్తాం**

**తెలంగాణ సీడ్స్ విత్తనాలపై రైతుల అవగాహన కల్పించాలి**

**తెలంగాణ రాష్ట్ర విత్తానాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** లక్ష్మీపూర్‌లో నిర్మిస్తున్న విత్తన శుద్ధి కర్మాగారాన్ని త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర విత్తానాభివృద్ధి సంస్థచైర్మన్ అన్వేష్‌రెడ్డి అధికారులు ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర విత్తానాభివృద్ధి సంస్థచైర్మన్ అన్వేష్‌రెడ్డి మంగళవారం జగిత్యాలలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా,జాయింట్ కలెక్టర్ లతతో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ,సహకార శాఖ ఆగ్రోస్ వారితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రైతాంగానికి కావాల్సిన వివిధ రకాల పంటల విత్తనాలను సరసమైన ధరలో,పూర్తి నాణ్యతతో అందిస్తామని హామీ ఇస్తూ,టిజి సీడ్స్ విత్తనాల ప్రాముఖ్యతను క్షేత్ర స్థాయిలో రైతులకు మరింతగా తెలియజేసి వారు అధిక దిగుబడులు,ఆదాయం పొందే విధంగా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.అలాగే జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో నిర్మించే నూతన విత్తన శుద్ధి కర్మాగారాన్ని ఒకనెల రోజులో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థచైర్మన్ అన్వేష్‌రెడ్డి,జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ విత్తన అభివృద్ధి సంస్థ మేనేజర్ ప్రొడక్షన్ సంధ్యరాణి,మేనేజర్ మార్కెటింగ్ రాజీవ్,రీజినల్ మేనేజర్ విష్ణువర్ధన్‌రెడ్డి,డిస్ట్రిక్ కో ఆపరేటివ్ ఆఫీసర్ మనోజ్,జిల్లా వ్యవసాయ అధికారి రామచంద్రం,ఏడీఏ,విత్తన అధికారులు శ్రీకాంత్,మౌనిక బాబా మండల వ్యవసాయ అధికారులు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు,సెక్రెటరీలు,జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ డీలర్లు,ఆగ్రోస్ డీలర్లు,కిసాన్ సెల్ అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ - అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



**వేములవాడ, ప్రభాతవార్త:** నేడు వేములవాడలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిఎం పర్యటన నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లు, ఇతర చర్యలపై సిఎం సెక్యూరిటీ సిబ్బంది, పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం పర్యటనలో భాగంగా ఉదయం వేములవాడలోని ఆలయ పరిసరాలకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, అనంతరం రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. తదనంతరం పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని అన్నారు. ఇందులో వేములవాడలో 76కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు, 235 కోట్లతో 4696 మిడ్ మానేర్ రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు, 50 కోట్లతో చేపట్టే నూలు డిపో నిర్మాణ పనులకు, 45 కోట్లతో చేపట్టే మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు, 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణం పనులకు, 35 కోట్లతో చేపట్టే అన్నదాన సత్రం నిర్మాణం పనులకు, 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హైలెవల్ బ్రిడ్జి పనులు, మూడు కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. కవరేజీ చేసే మీడియా ప్రతినిధులకు భోజన సౌకర్యం కల్పించాలని, విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు అందిస్తామని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే పోలీసులు అనుమతిస్తారని తెలిపారు. హెలిప్యాడ్, గెస్ట్‌హౌస్, రాజన్న దేవాలయం, అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగే చోట పకడ్బందీగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, సిఎం సెక్యూరిటీ సిబ్బంది, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు (20వ తేదీ బుధవారం) వేములవాడలో పర్యటించనున్నారని, కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలువునిచ్చారు.. మంగళవారం, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడంపై నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు ప్రారంభించే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారి ఉమ్మడి జిల్లాలోని వేములవాడలో మొట్టమొదటిసారిగా పర్యటిస్తున్నారని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంఖుస్థాపనలు చేస్తారని తెలిపారు. దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి, విస్తరణ పనులను ప్రారంభిస్తారని అన్నారు. 202324 బడ్జెట్లో రాజన్న ఆలయానికి 50కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. తాజాగా వేములవాడ ఆలయాభివృద్ధి కోసం 130 కోట్లు మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో ఏటా 100 కోట్లు కేటాయిస్తామని మోసం చేసి రంగు రంగుల బ్రోచర్లతో కాలం వెల్లదీ శారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణకు శంఖుస్థాపన చేస్తారని, రాజన్న ఆలయం, పట్టణ అభివృద్ధి సమాంతరంగా ఉంటుందన్నారు. నేతన్నల 30 సంవత్సరాల చిరకాల కోరిక అయిన యారన్ డిపో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సోమవారం 50 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఒక్క నయా పైసా రాజన్న ఆలయానికి ప్రసాద్ స్కీము ద్వారా తీసుకు రాలేకపోయారని ఆరోపించారు.

# తాగునీరు, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్, ప్రభాతవార్త:** తాగునీరు, పారిశుద్ధ్యంపై జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు, ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కార్మికులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. "జిల్లా నీరు, పారిశుద్ధ్య మిషన్" మొదటి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఏది పరిశుభ్రమైన తాగునీరో విద్యార్థులకు తెలియపరిచే విధంగా అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తాగునీటిపై ప్రయోగాత్మకంగా నిరూపించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ నీటి పై అవగాహన కల్పించాలని, క్లోరినేషన్ ప్రాధాన్యత వివరించాలని అన్నారు. నీటి పొదుపు, సంరక్షణ చర్యల గురించి తెలియజేయాలన్నారు. అన్ని ఇండ్లలోని మురుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో వెలువడే వ్యర్థాలను వేరు చేయడం పట్ల ఆసుపత్రి సిబ్బందికి, మునిసిపల్ కార్మికులకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమాలపై అమలుపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యూనిసెఫ్ సిబ్బంది ఆర్వో, మిషన్ భగీరథ, భూగర్భ జలాల ప్రాముఖ్యతను తెలిపే ప్రయోగాన్ని చేశారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి, డిఆర్డిఒ జనార్దన్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజన్ రావు, యూనిసెఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కిషన్ స్వామి, జిల్లా కోఆర్డినేటర్లు రమేష్ వేణు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో చేసిందేమీ లేదు

**అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఉద్ధరించిందేమీ లేదని, ఏదో ఘనకార్యం చేసినట్టు, రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దెర ముచ్చట్లు చెప్పుకుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. మంగళవారం కరీంనగర్ లోని బిజెపి జిల్లా శాఖ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టడానికి , ప్రజలకు అండగా నిలవడానికి బిజెపి శ్రేణులందరూ సమాయత్తం కావాలన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు , డిక్లరేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు..వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని ఏ ఒక్క గ్యారెంటీ ని కూడా పూర్తిస్థాయిలో సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఏడాది పాలన తో ఏ ప్రజానీకానికి మేలు జరగలేదన్నారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. అధికారం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ రోజుకో నాటకం ఆడుతుందన్నారు .మొదట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపి కేవల పేరిట రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ సర్కార్ ఆ అంశాలను పక్కదారి పట్టించిందన్నారు. ఆ తర్వాత డ్రగ్స్, హైడ్రా లాంటి అంశాలను తెరపైకి తెచ్చిందన్నారు.. నేడు కులగనన సర్వే పేరిట రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఆ విషయాన్ని మరిచిందన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను స్వీకరించిందే తప్ప ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. , ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ తీరును ఎండ గట్టి, ప్రజలందరికీ న్యాయం జరిగే వరకు బిజెపి తగిన పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బొడిగ శోభ, మాజీ జిల్లా అధ్యక్షుడు బాససత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిల రమేష్ , ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , బూట్ల రాజేంద్రప్రసాద్, కొరటాల శివరామయ్య, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రంగు భాస్కరాచారి, గుర్రాలవెంకటరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు , దండు కొమరయ్య, కరివేద మహిపాల్ రెడ్డి , నరసింహా చారి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, శ్రవణ్ , రాజు, ప్రవీణ్ రెడ్డి లతోపాటు జిల్లా, రాష్ట్ర బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని.. ఎంజెపి బిసిస్ మహిళా అగ్రికల్చర్ కళాశాలలో ఘనంగా జరిగాయి. లైబ్రేరియన్ మమత ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా అసోసియేట్ డీన్ డాక్టర్ వి నరసింహారెడ్డి హాజరయ్యారు. గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవంబర్ 14 నుండి 20 వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ పుస్తక ప్రదర్శన వల్ల ఉన్నత చదువు తో పాటు పరీక్షలకు అవసరమయ్యే అవగాహన కలగనుందన్నారు. విద్యార్థులు పుస్తకాలను చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో … లైబ్రేరియన్ మమత, సుష్మా ఫ్యాకల్టీ జ్యోతి ,సుధారాణి, హరి చందన, కావ్య, స్వర్ణ, హెల్త్ సూపర్వైజర్ ప్రసూష, అరుంధతి, శ్రీజ ,సౌమ్య ,సాయి మాధురి ఉన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ విద్యార్థినికి నృత్య జ్ఞాన జ్యోతి అవార్డు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు కళల పట్ల అవగాహన పెరుగుతుందని, విజయం చాలా సులభంగా సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు.. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో విద్యార్థినికి నృత్య జ్ఞాన జ్యోతి అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కళలు విద్యార్థులకు నూతన అధ్యాయాన్ని ఆవిష్కరిస్తుందన్నారు.. కళలపట్ల అవగాహనతో పాటు వాటిలోని విషయాలను సమగ్రంగా తెలుసుకోవడం ద్వారా కళలను, సాంప్రదాయాలను, ఆచారాలను మర్యాదచేసిన వారవుతామని చెప్పారు. దేశం విభిన్న కళలకు నిలయమని తెలిపారు.. భారతీయులకు కళల పట్ల అపారమైన గౌరవం ఉన్నదని దీనిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో సైతం అపార అనుభవం కలిగిన కళాకారులచే విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శిస్తున్న విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తూ వారిని అగ్ర భాగాన నిలుపుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో బాసరలో శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ వారు నిర్వహించినటువంటి శ్రీజ్ఞాన సరస్వతికి నృత్య అర్చన లో అద్భుత ప్రదర్శన కనబరిచిన టి. వరుణ్య, 6వ తరగతి, నృత్య జ్ఞాన జ్యోతి అవార్డును ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. రానున్నటువంటి రోజులలో మరెన్నో చారిత్రాత్మక విజయాలను నమోదు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాభారతి మరమ్మతు పనులు పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతి మరమ్మత్తు పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఆడిటోరియంలో లైటింగ్, సౌండ్స్ ఏర్పాటు పనులను, వేదికను, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ప్రేక్షకుల సీట్ల సంఖ్య, ఏర్పాటు చేయబోయే వివిధ సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు సంబంధించి డివిజనల్ ఇంజనీర్ యాదగిరికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డివిజనల్ ఇంజనీర్ యాదగిరి పాల్గొన్నారు.

## సుడా చైర్మన్‌కు మానేర్ వాకర్స్ కృతజ్ఞతలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగరంలోని అన్ని వాకింగ్ గ్రౌండ్ లలో వాకింగ్ చేస్తున్నారు. డ్యాం కట్టపై చెట్లు బాగా పెరిగాయని కట్టపై పాములు, రకరకాల కీటకాలతో నడవడానికి ఇబ్బంది పడుతున్నామని మానేర్ వాకర్స్ సుడా చైర్మన్ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. వెంటనే ఎస్ఆర్ఎస్ పి అధికారులతో మాట్లాడి చెట్లు కొట్టిస్తున్నారని అందుకు మానేర్ వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు రేవోజు కనకాచారి, ముస్కుల విద్యా సాగర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఆనందం వాకర్స్ తరపున నరేందర్ రెడ్డి కి కృజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు





**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో సుంకరి రమేష్ ఆధ్వర్యంలో, హుజూరాబాద్‌లో సొల్లు బాబు, ఇల్లందకుంట మండలంలో ఇంగిలే రామారావుల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఆధ్వర్యంలో ముస్లిం మదర్సా పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ దేశిని స్వప్న మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఆశయాలను కడదాక కొనసాగించాలని, ఆమె కలలు కన్న ఆణగారిన ప్రజల అభివృద్ధిని సాకారం చేయాలని స్వప్న పిలుపునిచ్చారు. పేదల పెన్నిది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉక్కు మహిళ, వీర వనిత, గరిబీ హాటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి, అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేసారని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికి పేదల సంక్షేమ సిద్దాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం, బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణలు వంటి కార్యక్రమాలు ఎన్నో తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ నడిచిన బాటలో నేటి యువతరం కడదాక నడవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు గూడెపు సారంగపాణి, పాతకాల అనిల్, గంగాడి రాజిరెడ్డి, చిన్నాల అయిలయ్య, కర్ర తిరుపతి, కామిడి శ్రీపతిరెడ్డి, మాదాసు సునీల్, పంజాల అజయ్, సలీం, రవి, తోట స్వప్న, భాగ్య , మానస, లావణ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కన్జ్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**భీమారం,ప్రభాతవార్త :**

కోరుట్ల రూరల్ సబ్ డివిజన్‌లోని మన్నెగూడెం సెక్షన్‌లోపల కన్జ్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక మంగళవారం రోజున 33/11 కెవి మన్నెగూడెం విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక(సిజిఆర్ఎఫ్-11) నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్-11 చైర్‌పర్సన్ ఎరుకల నారాయణరావు మాట్లాడుతూ మన్నెగూడెం,మేడిపల్లి,అంబారిపేట్ ,కథలాపూర్ సెక్షన్లకు వచ్చిన ఫిర్యాదుల గురించి తెలుసుకొని వాటిని పరిష్కరించి తగిన న్యాయం చేయడం గురించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని రైతుల పంట కోత 90 శాతం పూర్తయిందని ఇంకా 10 శాతం త్వరలోనే పూర్తి అవుతుందని తరువాత మళ్లీ కొత్తపంట వేస్తారు.కాబట్టి ఆలోపు 24 గంటల కరెంటు సప్లై చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగితా ్యల,కోరుట్ల,మెట్‌పల్లి విద్యుత్ సంబంధిత అధిక పాల్గొన్నారు.

## దళిత సాధన సమితి నాయకుల ముందస్తు అరెస్టు

### -- సిఐ హరికృష్ణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా దళిత సాధన సమితి నాయకులను ముందస్తు అరెస్టులను కమలాపూర్ పోలీసులు చేశారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం హన్మకొండ జిల్లాలో పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కమలాపూర్ మండలానికి చెందిన పుల్ల శ్రీను, మాట్ల దినేష్, పుల్ల పున్నం చందర్, మాట్ల రాజు, దళిత సంఘాల నాయకులను అరెస్టు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రెండో విడత దళిత బంధు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దళితులు చేపట్టిన నిరసనలకు ప్రతిస్పందంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి విడుదల చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## దళిత నాయకుల ముందస్తు అరెస్టులు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



సిఎం రేవంత్ రెడ్డి వరంగల్, కరీంనగర్ ల పర్యటనను పురస్కరించుకోని ముందస్తుగా పలువురు దళితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.... దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా హుజురాబాద్ లో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని, సుమారు నియోజకవర్గంలో 5000 మంది దళితులకు రెండో విడత దళిత బంధు రాలేదని, వారి అకౌంట్లను ఫ్రీజ్ చేసి ప్రభుత్వం రెండో విడత ఆపివేశారని అన్నారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి రెండవ విడత నిధులను విడుదల చేయాలని అన్నారు. దళిత బంధు నిధులు అందిస్తే ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకు చేస్తామని ఆయన ప్రశ్నించారు. దళిత బంధు కోసం శాంతియుతంగా ధర్నా చేస్తే తమపై కేసులు ఎందుకు నమోదు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తమ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. పోలీసుల అదుపులో టిఆర్ఎస్ నాయకులు కోండ్ర నరేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఇందిరాగాంధీ 107వ జయంతిని పురస్కరించుకోని కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలీ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ.... ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆమె పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అదే విధంగా బాలసాని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.... దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అన్నారు. ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదే విధంగా జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీభ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారని అన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీరవనిత అన్నారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారతదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**



భారత తొలి మహిళా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ..... ఆమె దేశానికి మూడు పర్యాయాలు ప్రధానిగా సేవలందించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఆమె గరిభీ హఠావో నినాదంతో 20 సూత్రాల పథకం, పేదలకు అసైన్డ్ భూములు పంపిణీ, హరిత విప్లవం, పాకిస్తాన్ పై యుద్ధంలో గెలిచి దేశ ప్రజల మన్నలను పొందారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, చిన్నాల ఐలయ్య, కర్ర తిరుపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, రశీద్, నల్లగోని సతీష్, మధుకర్ రెడ్డి, మద్దుల ప్రశాంత్, గెల్లు కొమురయ్య, పైడి కుమార్, గొట్టే రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యాంటి బయోటిక్స్ వాడకాన్ని తగ్గించాలి

### -- డాక్టర్ రాజేందర్ రెడ్డి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ప్రజలంతా యాంటి బయోటిక్స్ వాడకాన్ని తగ్గించాలని, రోగ నిరోధక శక్తి పెంచుకోవడం వల్ల వ్యాధులు రావని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో వరల్డ్ ఏఎమ్మార్ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో ప్రజలు చిన్న చిన్న రోగాలకి యాంటి బయోటిక్స్ వాడుతూ తమ రోగ నిరోధక శక్తిని పూర్తిగా కోల్పోతున్నారని, నిత్యం వాడితే భవిష్యత్తులో ఏదైనా రోగ నిరోధక శక్తిని నిరోదిస్తూ వచ్చే బ్యాక్టీరియా సోకితే ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అవసరం ఉన్నప్పుడే వాటిని వాడాలని, వాటిలో కూడా నాణ్యమైన యాంటి బయోటిక్స్ ఉండేలా చూసుకోవాలని, వైద్యులు సూచించిన మేరకు వాడాలని అన్నారు. రోగ నిరోధక శక్తి పెరిగేలా ఆహారపు అలవాట్లతో పాటు వ్యాయామం చేయాలని సూచించారు. ఈ సదస్సులో ఆసుపత్రి ఆడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ నారాయణ రెడ్డి, ఆర్ఎంవో సుధాకర్ రావు, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ రెజీనా, ఆయేషా బేగం, జ్యోతి, కనకలక్ష్మి, ఉమాదేవి, శోభ, రమ్యకృష్ణ, సూపర్‌వైజర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు మహిళ

**- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అలీన విధానమే కాదు అణుబాంబు పరీక్షను చేపట్టిన దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు మహిళ అని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ అన్నారు. ఎన్ఎస్యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘ నంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా రామ గుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్య క్షుడు బొంతల రాజేష్, గోదావరి ఖని పట్టణ అధ్య క్షుడు తిప్పారపు శ్రీనివాస్ హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ దేశ ప్రగతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు ఎండి.ముస్తాఫా, కాల్వ లింగస్వామి, గట్ల రమేష్, సింహాచలం, నాయిని ఓదెలు యాదవ్, కౌటం సతీష్, సుతారి లక్ష్మణ్‌బాబు, దొంతుల కిరణ్, చొప్పరి శ్రీనివాస్, ఎట్టం కృష్ణ, ఆడేపు రవి, భాస్కర్, గుంపుల తిరుపతి యాదవ్, నజీముద్దీన్, నజీం, పంజా శ్రీనివాస్, శివ ప్రసాద్, మారంగుల రమేష్, యుగేందర్, కొప్పుల వంకకర్, మాటేటి సతీష్, రాచకొండ కోటేశ్వర్లు, బోయిని మల్లేష్ యాదవ్, రోహిత్, దినేష్, సుమంత్ తదితరులున్నారు.

## ఆర్టీసీ బస్ డిపో ముందు సిఐటియు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపో ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఐక్యతను దెబ్బతీసేందుకు కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించిందని, దీన్ని అలుసుగా తీసుకొని కార్మికులు ప్రశ్నించకుండా ఉండటానికి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ నిర్ణయం అయితే చేసిందో ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని డిపో మేనేజర్ నుంచి పై అధికారుల వరకు కార్మికులపై పని భారం మోపుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంత వరకు ఆ హామీని అమలు చేయడం లేదన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరణ చేయాలనే ఆలోచన లేనట్లు ఉందని అన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్‌లో మరిన్ని ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నెర్వట్ల నర్సయ్య, టి.నరహరి రావు, రంగయ్య, శివ కుమార్, గణేష్, బాలకృష్ణ, శ్రీనివాస్, తిరుపతి, సంపత్, దీప, మహేశ్వరి, అంజలి, శంకరమ్మ, నర్సమ్మ, మంజుల, రమ, వాసవి, రజియా సుల్తానా, వరలక్ష్మి, సుగుణమ్మ, జమున తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 స్టోర్స్, సిహెచ్‌పి, మేనేజర్ కార్యాలయం, ప్రాజెక్ట్ అధికారి కార్యాలయ విభాగాలలో పని చేస్తున్న మహిళా బదిలీ వర్కర్స్, జనరల్ మజ్దూర్‌లకు సర్వేస్‌లో ఉన్న 16 డిసిగ్నేషన్‌లలో ఉద్యోగాల గురించి వివరిస్తూ కమిటీ కన్వీనర్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు హాజరైన మొత్తం 19 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు కమిటీ సభ్యులు 16 డిసిగ్నేషన్‌ల పని విధానం గురించి వివరించారు. ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఓసిపి 3 మేనేజర్ భరత్ కుమార్, ఓసిపి 3 రక్షణ అధికారి పాపయ్య తదితరులున్నారు.

## శ్రీశైలం కార్తీక మహోత్సవంలో నృత్యకళాకారిణీలు ప్రదర్శన

**- ప్రశంసా పత్రం అందుకున్న నృత్య కళాకారిణీలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రంలో నిర్వహిం చిన నృత్య మహోత్సవాల్లో గోదా వరిఖని పరశురాం నగర్‌కు చెందిన సల్లం హానిక, ఎల్‌బి నగర్‌కు చెందిన మామిడి వైష్ణవి, గాంధీ నగర్‌కు చెందిన ఇంజపురి వామిక చక్కటి నృత్య ప్రదర్శన ఇచ్చారు. అద్భుత నృత్య ప్రదర్శన ఇచ్చిన వీరు శ్రీశైలం ఆలయ చైర్మన్ శివారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వీరికి ప్రశంసా పత్రం రావడానికి కృషి చేసిన గురువు గుమ్మడి ఉజ్వలను, నృత్య కళాకారిణీలను పలువురు అభినందించారు.

## మత్స్య కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

ఈనెల 21న ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం ముదిరాజ్ దశాబ్ది ఉత్సవాలు ఒకే రోజున జరుగుతున్నందున ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామంలో జెండాలు ఎగురవేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ జెడ్పీటిసి గుర్రాల మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పూసాలలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ పదేళ్ల గడిచిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరపాలని, ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. అప్పటి సీఎం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజులను బిసిడి నుండి ఏ లో కలిపారని, నిరుపేద ముదిరాజులు వెనుకబడిన కులాల వారిని బీసీ ఏ లో చేర్చకుండా కొద్దిమందిని మాత్రమే ఏలో కలిపారని అన్నారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజు నాయకులు కుమార్ ,రవి ,వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ కృషి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



మాజీ మొట్ట మొదటి మహిళా ప్రధాని, భారత రత్న , ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి ని పురస్కరించుకొని పట్టణంలో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు సంక్షేమ పథకాలు, భూములు పంపిణీ చేసిన ఘనత, గరీబ్ హఠావో నినాదంతో పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే పనిగా పెట్టుకుందన్నారు. బిజెపి కుటల, కుతంత్రాలు ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పునరంకితమవుతోందని అనటానికి వరంగల్ లో ఇందిరాగాంధీ మహిళా శక్తి సభ నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమిషనర్ఎం.శ్రీని వాస్‌ను సింగరేణి ఆర్జీ 2 ఏరియా నూతన జిఎం బి.వెంకటయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపికి జిఎం శాలువా కప్పి సన్మానించి, మొక్కను అందజేసి పరిచయం చేసుకున్నారు. ఏరియాకు సంబంధించిన శాంతి భద్రతల విషయాలపై చర్చించారు. జిఎం వెంట ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## ట్రాఫిక్ మహిళా పోలీస్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా రామగుండం ట్రాఫిక్ మహిళా పోలీస్ సుమలతను మన మధ్య ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయిగా గుర్తించి పండ్లు, ఫలాలు అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐ గోదావరిఖని శిల్పుల అధ్యక్షులు రమేష్ అబ్బా, కార్యదర్శి డాక్టర్ దేవీ లక్ష్మీనర్సయ్య, వేరుకొండ కోటేష్ గౌడ్, బూస ప్రదీప్, ఒరుగొండ విజయ శంకర్, జూపాక పోచం, ట్రాఫిక్ ఎస్ఐ హరి శంకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఓదెల ప్రభాత వార్త

మొట్టమొదటి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఓదెల మండలంలోని మడక గ్రామంలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇంద్ర గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసినారు అనంతరం ఆవుల ముత్తయ్య మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళ ప్రధానిగా స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు భూములు పంచిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోశిక రాజేశం గ్రామ అధ్యక్షుడు పేరవేణి రవి సీనియర్ నాయకులు నోముల మాధవ రెడ్డి గోస్కుల కుమార్ నోముల సదాశివరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త

భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయఇందిరా గాంధీ జయంతి వేడుకలు చొప్పదండి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వేడుకలను నిర్వహించారు ఆమెచిత్రపటానికి పూల మాల వేసి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,కౌన్సిలర్, జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్, పట్టణ మాజీ అధ్యక్షులు ముద్దమ్ తిరుపతి, కడారి శంకర్,వొళ్ళల కృష్ణహరి,




నేరుమాట్ల మల్లేశం, దూస కైలాసపతి, మునిగల సుధాకర్, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, మచ్చ రమేష్, ఈర్ల స్వామి,చిల్ల ఐలయ్య,చిల్ల సంతోష్, చిల్ల శంకర్, అనుమాండ్ల సత్యం,పాలూరి ప్రసాద్, జహంగీర్, రజాక్, కనుమల్ల రాజశేఖర్, కళ్యణపు శ్రీనివాస్, చీకట్ల గంగరాజు,పెద్ది శ్రీనివాస్, సంతోష్, సోమిడిశ్రీనివాస్, విద్యాసాగర్, కనుకయ్య, నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన చొప్పదండి నియోజకవర్గం ప్రజలు నాయకులు విజయవంతం చేయాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు ఈ మేరకు ఈనెల 20న బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ వస్తున్న సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం లోని చొప్పదండి రామడుగు గంగాధర మల్యాల కొడిమ్యాల బోయినపల్లి మండలాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు ఎన్నికల హామీల లో ఇచ్చిన వాటిని అమలు చేస్తూ ప్రజా రాజ్యాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

మల్యాల/ప్రభాతవార్త



రాష్ట్రంలోని నిరు పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే 5 డిమాండ్లను అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ధర్మ సమాజ్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మల్యాల తహసిల్దార్ కి ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అంద జేశారు, కార్య క్రమంలో జగిత్యాల జిల్లా ధర్మ సమాజ పార్టీ సభ్యులు గసికంటి ఉపేంద్ర, మల్యాల మండల కమిటీ కన్వీనర్ ప్రణీత్, మండల కమిటీ సభ్యులు నరేష్, తరుణ్ ,విగ్నేష్, పవన్, అశోక్ పాల్గొన్నారు,

## తాటిపల్లి బాలికలగురుకుల్నలో గెస్ట్ అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మండలంలోని తాటిపల్లి ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో జీవశాస్త్రం, సామాన్య శాస్త్రం బోధించుటకు గాను బి ఎస్సీ, బీఈడీ చదివి అనుభవం కలిగి ఆసక్తిగల అభ్యర్థుల ను గెస్ట్ ఉపాధ్యా యులుగా నియమాకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 21 లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, పాఠశాలలో డెమో క్లాసుల నిర్వహణ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు,

## మహిళకు వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేత

మల్యాల/ప్రభాత వార్త



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన రాధా అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ హ్యూమన్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ రామన్నపేట కు చెందిన సభ్యులు స్పందించి ఆమె వైద్య చికిత్స నిమిత్తం రూ,10 వేల ఆర్థిక సహాయం అందజేశారు, కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి పంటల రవీందర్ జాయింట్ సెక్రెటరీశ్రీరాములు శ్రీధర్ సభ్యులు వేములవాడ వంశీ పాల్గొన్నారు

## నవోదయ దరఖాస్తు గడవు పొడిగింపు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో దరఖాస్తు గడువును పొడిగించినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ పి .మంగతాయారు తెలిపారు విద్యాలయంలో 9వ తరగతి 11వ తరగతి 2025 26 విద్యా సంవత్సరంలో చదివేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఈ గడువు తేదీ నవంబర్ 19 గా ఉండగా దీనిని నవంబర్ 26 చివరి తేదీగా పొడగించినట్లు తెలిపారు ఈనెల 27 ,28 తేదీలలో ఆన్లైన్లో సవరణలు చేసుకునేందుకు అవకాశం కల్పించారనితెలిపారు .2024 25 విద్యా సంవత్సరంలో 9వ తరగతి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు

## మల్యాల లో ఇందిరాగాంధీ జయంతి

మల్యాల/ప్రభాత వార్త



మల్యాల మండల కేంద్రంలోని సోనియా గాంధీ విగ్రహం వద్ద మంగళవారం మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలమ లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్ స ౯ త ప్రకాష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, లక్ష్మణ చారి ,కట,కం వినయ్ కుమార్, వెంకటేష్ నక్క అనిల్, మల్లయ్య, తిరుపతి ,హరినాథ్, ఇమామ్, పృథ్వీరాజ్ ,మల్లేశం, ప్రశాంత్, మారుతి ,బాబు, కోల రాజేశం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరా గాంధీ,ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ,ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను పురస్కరించుకొని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు.జాతీయ ఆహార భద్రతను తీసుకొచ్చిందని,గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారని,దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకొచ్చిన ఆమె ధీర వనిత అని అన్నారు.ఝాన్సీ లక్ష్మీబాయి భారతీయ నారీ శక్తికి నిలువెత్తు నిదర్శనం అని 1857లో ఆంగ్లేయుల పాలనను ఎదురించి వారిపై పోరాడిన ధీరవనిత అని,మొదటి స్వతంత్య్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర వహించిందని భారతదేశంలోని గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరిగా కూడా పరిగణించబడుతుందని అసలు పేరు మణికర్ణిక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నగేష్, తిరుపతి, రవి,చందు, కిరణ్, రాజేందర్, మహేష్, భాస్కర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కాన్షియస్నెస్ క్లబ్ ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త




కరీంనగర్ ఎక్సైజ్ టాస్కోఫర్స్ ,కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో రామడుగు మండల పరిధిలోని వెలిచాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించి కాన్సియస్నెస్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎక్సైజ్ ఏ ఈ ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారినపడి వారి భవిష్యత్తును నాశనం చేసు కోవద్దని, మత్తు పదార్థాల వలన మానసికంగా, శారీరకంగా,ఆర్థికంగా సామాజికంగా ఎదురయ్యే ఇబ్బందులను విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ సిఐ అశోక్ కుమార్ ఎస్ ఐ విజయభాస్కర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆనందగిరి సుందర ధర్మ శాస్త్రా ఆలయం లో సంకష్ట చతుర్థి పూజలు

గంగాధర.. ప్రభాత వార్త



కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మధురనగర్ ఆనందగిరి సుందరాధర్మ శాస్త్రా అయ్యప్ప ఆలయం లో ఆలయ ధర్మ కర్తలు శ్రీరామ్ శ్వేతా మధుకర్ ప్రతి మాసంలో సంకష్ట గణపతి కి ఫలా పంచామృతాలు తొ అభిషేకం పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో అయ్యప్ప గురుస్వామి శ్రీనివాస్ రావు వివేక్ నరేందర్ అయ్యప్ప స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




# వేములవాడ కు చేరుకున్న మాల మహానాడు పాదయాత్ర

**- స్వాగతం పలికిన బిజెపి దళిత నేత సంటి మహేష్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు 38 రోజులు.... వెయ్యి కిలోమీటర్లు.... 16 జిల్లాలు... 35 నియోజకవర్గాలు కలుపుతూ చేసే మాల మహానాడు పాదయాత్ర మంగళవారం వేములవాడ కు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు బిజెపి దళిత మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ పలికారు. ఈ సందర్భంగా వేములవాడ నుండి రగుడు వరకు పాదయాత్రలో సంటి మహేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... దళితులందరూ ఐక్యమై ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఎస్సి వర్గీకరణ జరిగినట్లయితే మాలలకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సి వర్గీకరణ మాల ఉప కులాలను విచ్ఛిన్నం చేసే ధోరణి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎస్సి వర్గీకరణ కు వ్యతిరేకంగా మాలలు ఏకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే సంటి మహేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ మూలే పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- కొనుగోలు వివరాలు ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలి
- బోనస్ డబ్బులు రైతు ఖాతాల్లో జమ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ముత్తారంలో పర్యటన - కెజిబివి పాఠశాలలో తనిఖీలు


ముత్తారం, ప్రభాతవార్త.



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ముత్తారం మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని మచ్చుపేట, మైదంబండ, ముత్తారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, తనిఖీ చేశారు. కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చి ఎన్ని రోజులు అయ్యిందని, తేమ శాతం ఎంత ఉందని, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా... లేదా అని పలు వివరాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలు రిజిస్టర్లను ఈ సందర్భంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు సెంటర్ వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. 17శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలనని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సన్న రకంకు 500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని, ఈ బోనస్ కూడా రైతుల ఖాతాల్లోనే జమ అవుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని, ఆలస్యానికి తావివ్వద్దని ఆదేశించారు. అనంతరం ముత్తారం కెజిబివి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, పాఠశాల సమీపంలోని సెప్టిక్ ట్యాంక్ వద్ద నీరు నిల్వ ఉండకుండా సైడ్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట జిలా డిపిఓ వీరబుచ్చయ్య, మంథని డిఎల్‌పిఓ సతీష్, ముత్తారం ఎంపిడిఓ సురేష్, డిప్యూటీ తహశీల్దార్ షఫీ తదితరులున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్మెడ


చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్యాక్స్ డైరెక్టర్ అంచే శ్రీ హరి రెడ్డి సోదరుని వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, గోస్కుల రవి, మ్యాకల ఎల్లయ్య, గంగం మహేష్, ఈర్లపల్లి రాజు, లింగంపల్లి కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ తదితరులున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. వివిధ వ్యాధులతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఈ చెక్కులు పంపిణీ చేశారు. గ్రామంలో నలుగురికి 1,39,000 రూపాయల చెక్కులను మండల కిసాన సెల్ అధ్యక్షుడు బాణాల రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సంటి ఏసుదాసు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నక్క కేతవ్వకు 60వేల రూపాయల, నీరటి ప్రసాద్‌కు 18వేల రూపాయల, పుల్కం లక్ష్మికి 27,500 రూపాయల, వట్టిమల్ల శరత్ కుమార్‌కు 33,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీరటి ప్రసాద్, వట్టిమల్ల రవి, సుతారి నారాయణ, దామోదర్ రెడ్డి, కాంతారావు, శోభన బాబు, భూమయ్య, నక్క లక్ష్మణ్ తదితరులున్నారు.

# రేణుకమాత ఎల్లమ్మ సిద్దోగంకు హాజరైన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం మల్లారం రేణుక మాత ఎల్లమ్మ సిద్దోగం వేడుకకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహ రావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారికి మల్లారం గ్రామస్తులు, గౌడ కులస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి గౌడ కులస్తులతో ముచ్చటించారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ.... ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి గౌడ కులస్తులందరూ తమ సిద్దోగం వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు. ఈ వేడుకలో మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు గడ్డం హనుమాన్లు, శ్రీకాంత్ గౌడ్, తీగల దేవరాజు, దశరథ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రావణ్, హరీష్, అంజయ్య, మేకల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# సన్న వడ్లకు బోనస్‌పై వ్యవసాయ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్

ప్రభాతవార్త ఎలిగేడు



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లు పండించిన రైతుల ఖాతాలో 500 బోనస్ ను వేశామని వ్యవసాయ శాఖ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఎలిగేడు సహకార సంఘం కొనుగోలు కేంద్రంలో రైతులు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు వరి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు బండ రమేష్ మండల రవి నరహరి నారాయణరెడ్డి లు 500 బోనస్ మా ఖాతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేసిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి జిల్లా సహకార అధికారి శ్రీ మాల సీఈవో కే శెట్టి విక్రమ్ లతోపాటు రైతులు పాల్గొన్నారు

# గ్రామ సభలో అభివృద్ధి పనుల గుర్తింపు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని పన్నూరు గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ పనులకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. దీనిలో భాగంగా రాబోయే ఆర్థిక సంవత్సరానికి 2025,26 లో గ్రామ అభివృద్ధికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన వనరుల గురించి పనులను గుర్తించారు. ఈ కార్యక్రమం లో ఏపీడి సత్యనారాయణ, ఎంపీడీవో శైలజా రాణి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఎంపీ ఓ ఉమేష్, ఈ సి లక్ష్మణ్, కార్యదర్శి ప్రేమలత మరియు గ్రామ స్థాయి అధికారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రుద్రంగిలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని భారతదేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను రుద్రంగి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు, భారతదేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు, ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, దాసరి గంగారాజం, పిడుగు లచ్చిరెడ్డి, మహేష్, యాదయ్య, దువ్వాక గంగాధర్, శ్రీనివాస్‌తో పాటు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన బద్ది పోచమ్మ ఆలయం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను చెల్లించుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.




# బిజెపి నాయకుడుని ఆరోపణలపైన సమగ్ర విచారణ జరిపించాలి

**- నిజాన్ని వెలికితీసి దోషులను శిక్షించాలి**

**- డిజిపికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు లేఖ**

మంథని - ప్రభాతవార్త

తనపైన తన సోదరునిపైన బిజెపి నాయకుడు చేసిన సోషల్‌మీడియా వేదికగా చేసిన అసత్యఆరోపణలపైన సమగ్ర విచారణ జరిపించి నిజాలను వెలికితీసి దోషులను శిక్షించాలని లని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాష్ట్ర డిజిపికి లిఖిత పూర్వకంగా కోరారు. గత మూడు రోజుల నుండి బిజెపి నాయకుడు చేసిన అసత్య ఆరోపణలు రాజకీయ లబ్దికోసం ఎంతకైన దిగారిపోయే నీచ సంస్కృతి జుగుత్సా కలిగి స్తుందని ఆయన పేర్కొన్నారు. సామాజిక మాధ్యంలో ఏది మాట్లాడిన చెల్లుబాటు అవుతుందన్న దోరణి పెరిగిపోయిందని ఇటువంటి నీచ సంస్కృతికి చరమగీతం పాడాల్సిన సమయం ఏర్పడిందని ఆయన



పేర్కొన్నారు. సామాజిక మాధ్యంలో తనపైన తనసోదరునిపైన చేసిన అసత్య ఆరోపణలపై సంపూర్ణ విచారణ జరిపించాలని ఈవిషయంలో నిష్పక్ష పాతంగా వ్యవహరించి నిజాని జాలువెలికి తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిజిపి కోరారు. కాగా స్వయంగా మంత్రి శ్రీదర్‌బాబు తనపైన వచ్చిన అసత్య ఆరోపణలపైన విచారణకు సిద్దపడటంతో ఈ వ్యవహారానికి ఇక తెరపడినట్లే.

# రైతు ఖాతాల్లో వడ్ల బోనస్ డబ్బులు

**- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్నాలకు క్వింటాళుకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన విధంగా బధవారం మంథని మండలంలోని రైతుల ఖాతాల్లో మద్దతు దరతో పాటు అదనంగా బోనస్ డబ్బులు జమ అయ్యాయి బోనస్ డబ్బులు కూడ జమకావటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన రైతు పెం డ్రి ప్రభాకర్‌రెడ్డి ఖరీఫ్ సీజన్‌లో 108.400 క్వింటాల్ సన్నరకం ధాన్యానికి మద్దతు దరతో పాటు అదనంగా బోనస్ డబ్బులు రూ. 54,200 జమ అయ్యాయి. దీనితో ఆ గ్రామానికి చెందిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా తనకు ప్రభుత్వం చెప్పిన విధంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**- రైతుల కళ్లలో ఆనందం నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర వాత ఎన్నికల సమయంలో ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామిలను నెరవేరుస్తుందని జిల్లా



కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేం దర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామి మేరకు రూ.2లక్షల రుణ మా ఫీతో పాటు రైతులు పడించిన సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని ఆయన అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని పని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు. మంథని మండలంలో రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అవుతున్నాయని ప్రతి రైతు ఖాతాలో బోనస్ డబ్బులు జమ అవుతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డికి, ఐటీ మంత్రి శ్రీదర్‌బాబుకు రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత దృక్పథాన్ని చాటుకున్న మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బంది

మంథనిరూరల్, ప్రభాతవార్త



మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ శాఖ వారు నిరుపేద మహిళ అంబేద్కర్ చౌక్ వద్ద చిరు వ్యాపారం చేసుకుంటున్న మహిళకు గోదావరి అర్బన్ బ్యాంక్ వారు సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా చిరు వ్యాపారికి ఎండకు వానకు ఉపయోగపడేలా గొడుగు అందించి మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నరు. ఈ కార్యక్రమంలో మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కోరబోయిన రమేష్, బ్యాంక్ సిబ్బంది శంకర్, శ్రీధర్, కు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, పోతారావేని క్రాంతి కుమార్, కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ కోదండరాంను సన్మానించిన యాదవసంఘం

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమపోరాటంతో జేఏసి నాయకునిగా ఉండి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంను మంథని యాదవసంఘం అధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం చెన్నూరులో యాదవ సంఘం ఆధ్వర్యంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో పాల్గొనటానికి వచ్చిన ఎమ్మెల్సీ కోదండరాంను మంథని యాదవసంఘం పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మహేందర ్ యాదవ్, పెద్దపల్లి జిల్లా యాదవసంఘం ఉపాధ్యక్షుడు ఉడుత పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు**

మంథనిరూరల్, ప్రభాతవార్త



ఆఫీసులో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని ఆర్టీసీ నిర్వాహ ణలో కార్మిక సంఘాల భాగస్వామ్యాన్ని అనుమతిం చాలని ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను కాపాడాలని ఆర్టీసీ కార్మికులపై వేధింపులు ఆపాలని ప్రజలకు అవసరాలకు సరిపోయే విధంగా బస్సులు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మంథని బస్ డిపో వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, గొరెంకల సురేష్,బాబు రవి,మంథని లింగయ్య, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య, వల్లేర్ల ఆంజనేయులు, రావల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గోదావరి హారతి

మంథనిరూరల్, ప్రభాతవార్త

మంథని పట్టణంలోని గౌతమేశ్వర స్వామి సన్నిధిలోని గోదావరినది తీరాన గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నదీమ తల్లికి మహాహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక జీవన విధానంలో నదీమ తల్లుల పూజా పద్ధతి ఒక భాగం అని భారతీయ సనాతన ధర్మంతో కూడిన వైభవోపేతమైన ధార్మిక కార్యక్రమం అని, హైందవ ధర్మ పటిష్టతకు ఐక్యతకు వేద కాలం నుండి ఈ పరంపర కార్యక్రమం కొనసాగుతూ వస్తుందని దురదృష్టవశాత్తు మత చాందసవాదులైన బాబర్, అక్బర్, హుమాయిన్, ఔరంగాజేబ్, తుగ్లక్ వంటి దుర్మార్గులు దేవాలయాల ధ్వంసం తో పాటు ఈ దేశ సంస్కృతిని సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేశారని అన్నారు. తెలంగాణలో నదిహారతులను 2012 వ సంవత్సరంలో ధర్మపురి కేంద్రంగా ప్రారంభించి ప్రస్తుతం నిజామాబాద్ లోని కందకుర్తి నుంచి భద్రాచలం వరకు కార్తీక మాసంలో నది తీరాన పుణ్యస్థలాలు చారిత్రక స్థలాలలో 76 చోట్ల నది హారతుల కార్యక్రమం గోదావరి హారతి ఉత్సవ సమితి నిర్వహిస్తుందని అన్నారు. సాయి రెడ్డి స్వామి జీ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధన పరమ పవిత్ర మైనదని అందులో నదిలో దీపాలు వదలడం వలన మహిళల సౌభాగ్యం శతవసంతాలు విలసిల్లుతుందనీ, పరమ పవిత్రమైన గంగా నది తర్వాత అంతటి విశిష్టత సంతరించుకున్నది గోదావరి నది అని గత జన్మల పుణ్యఫలమే గోదావరి తీరాన నివసిస్తున్నామని పవిత్ర నదిని కలుషితం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలియజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి మాట్లాడుతూ మంథనిగా పిలవబడుతున్న ఒకప్పటి మంత్రపురి క్షేత్రమని వేదాలు విలసిల్లిన ప్రాంతమని నది హారతుల కార్యక్రమం 13 సంవత్సరాలుగా గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ముందుగా నది పూజ లో భాగంగా గోదావరి అమ్మవారికి చీర సారె గాజులు పసుపు కుంకుమ కొత్త శ్రీనివాస్ గుప్త దంపతులు సమర్పించారు. అవధానుల శ్రీకాంత్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య గోదావరి నదిమ తల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, ఏక హారతి, ధూప హారతి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆర్‌ఎస్ఎస్ నాయకులు గర్రెపల్లి వెంకన్న, ఉత్సవ సమితి సభ్యులు మేడగోని రాజమౌళి గౌడ్ ఆకుల సాగర్ ,రామడుగు మారుతి ,బోగోజు శ్రీనివాస్, బోయిని నారాయణ, సబ్బని సంతోష్ , వేముల లక్ష్మిని, రేపాల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన విజయోత్సవాలపై అవగాహన

రామగిరి ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా రామగిరి మండల కేంద్రం మరియు బేగంపేట,కల్వచర్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు మరియు ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పైన ప్రజా తెలంగాణ సాంస్కృతి సారధి పెద్దపల్లి కళాకారులచే ఆట పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రోజుకు మూడు గ్రామాల చొప్పున సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని సాంస్కృతి సారధి కళాబృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు దయా నర్సింగ్, ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, కొండ్ర వెంకన్న, సాన గుండా రవీందర్, జిన్నా రమ, దీకొండ శ్రావణ్ , మంథని స్పందన, జెన్నీ శ్వేత, ఉప్పు స్పందన పాల్గొన్నారు.

# మృతుని చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం వకీల్ పల్లి కి చెందిన మోత్కూరి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించిన రామగిరి కాంగ్రెస్ నాయకులు. రామగిరి మండల కేంద్రంలోని పన్నూరు (వకీల్ పల్లె)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మంగళవారం రోజు రామగిరి మండల సీనియర్ నాయకులు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న,ఎస్సీ సెల్ అధ్యక్షులు కందె పోచం, నాయకులు ఉడుత శంకర్, గొర్రె నరేష్ యాదవ్,గుగులోత్ ప్రవీణ్ కుమార్,గిరవేన ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

**- డిఎస్పీ రఘుచందర్**

సారంగాపూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ రఘు చందర్ మంగళవారం తని ఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తిం చాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. జిల్లాలో



దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. ఈ కార్యక్రమంలో సీఐ క్రిష్ణ రెడ్డి,ఎస్సై దత్తాద్రి ,కానిస్టేబుల్‌లు మొయినుద్దీన్, నరేష్, రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలి

**- డిపిఓ వీరబుచ్చయ్య**

**- సర్వే తనిఖీ చేసిన డిపిఓ**

ముత్తారం, ప్రభాతవార్త.

గ్రామాల్లో పకడ్బందీగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే నిర్వహించాలని డిపిఓ వీరబుచ్చయ్య సూచించారు. ముత్తారం మండల కేంద్రంలో మంగళ వారం జరిగిన కు టుంబ సర్వేను ఆ యన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూ మరేటర్లు తప్పులు లేకుండా ఫారాలను నిలింపాలని, రెండు రోజులలో సర్వే పూర్తి చేసి ఫారాలను ఎంపి డిఓ కార్యా లయంలో అందజేయాలని ఆ దేశించారు. సూపర్ వైజర్లు కూడా సర్వే ఫారాలను మరోసారి క్షుణ్ణంగా తనిఖీ చేసి, తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. సర్వే సమయంలో అందుబాటులో లేని కుటుంబాలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిని కలిసి సమాచారం అందించేలా డప్పు చాటింపు చేయాలని అన్నారు. అనంతరం ముత్తారం గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ శానిటేషన్ పనులను పరిశీలించారు. చెత్త సేకరణ నిరంతరం చేపడుతూ సేకరించిన



చెత్తను కంపోస్ట్ షెడ్‌కు తరలించాలని సూచించారు. ఇంటి పన్నులు ఈ నెల 30లోపు వంద శాతం వసూలు చేసి గ్రామ పంచాయతీ పద్దుకు జమా చేయాలని, అలాగే ట్రేడ్ లైసెన్స్ అన్ని రెన్యూవల్ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డిఎల్‌పిఓ కె.సతీష్ కుమార్, ఎంపిఓ కిరణ్ ఉన్నారు.

## వృద్ధులకు నూతన వస్త్రములు దుప్పట్లు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో ని మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం నూతన వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఎలా రెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు అనాధ వృద్ధులకు వస్త్రములు దుప్పట్లు అందించారు . వారికి స్వామివారి ప్రసాదం అంద జేశారు. కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు కే సత్యనా రాయణ, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డితో పాటు సత్య సాయి సేవాసమితికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జయంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానిగా దేశానికి ఆమె సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు బాల్ రెడ్డి, అజాం, కోటలింగం యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ అంజిరెడ్డి,విట్టల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి,అజ్మీర భాస్కర్, రవీందర్ రెడ్డి,భూమరాజం, అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి, పిట్ల వెంకటి, పంతం సురేష్, గంగి స్వామి, కొక్కురాజం, చందు గౌడ్, రాజిరెడ్డి,అక్కపల్లి బాలయ్య, గౌరీ శంకర్, దిశెట్టి రాజశేఖర్, బంగ్లా రాజు గౌడ్, ఓరుగంటి నరసింహులు, జంగం రాజులు, చంద్రం యాదవ్, శ్రీనివాస్, కూరెల్లి రామచంద్రారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పలువురికి మాజీ వైస్ ఎంపిపి పరామర్శ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన సిరికొండ శ్రీనివాస్, గోవిందులపల్లికి చెందిన సైండ్ల దామోదర్‌లు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో గాయపడి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని గొల్లపల్లి మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వెంట రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం ఉన్నారు.

## ఘనంగా ఇంధిరా గాంధీ జయంతి వేడుకలు

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాన మంత్రి ఇంధిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఇంధిరా గాందీ దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనీల్ గౌడ్, నాయకులు గోలి మహేంధర్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, బండారి శ్రీనివాస్, ఎలగొండ క్రిష్ణహరి, సురకంటి సత్తిరెడ్డి, నలువాల నర్సమ్మ, చెట్ల కిషన్, మందపెల్లి అంజయ్య, తడగొండ తిరుపతి, చాట్ల ప్రశాంత్, పన్నాటి నవీన్, అంజి నాయక్, అంజనేయులు, మధుసూధన్ రెడ్డి, ముదిగంటి పవన్ రెడ్డి, బొడ్డు రమేష్, మద్దెల సుధీర్, తోట మల్లేశం, శ్రీరాం అంజయ్య, దీకొండ మహేంధర్, తడగొండ లక్ష్మణ్, చంద్రశేఖర్, లింగంపెల్లి సత్తయ్య, ఐలేని వంశీధర్ రావు, మూల రాంరెడ్డి, గర్వంధ రమేష్ గౌడ్, పుల్కం జలపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి సేవా సమితి 200 మందికి చెద్దర్లు,పులిహోర పంపిణీ

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



భగవాన్ శ్రీసత్య సాయిబాబా వారి 99వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజున శ్రీసత్యసాయి సేవా సమితి,జగిత్యాల మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో 200 మంది పేదలకు చెద్దర్లు,పులిహోర,స్వీట్ పంపిణీ చేశారు. ఈనెల 23 నాడు సత్యసాయి బాబా వారి జయంతి సందర్బంగా 5 రోజుల పాటు వివిధ సేవా,ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేంధర్ తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజు ఉదయం 200 మందికి చెద్దర్ల పంపిణీ చేశామని,సాయంత్రం పల్లకి సేవ నిర్వహిస్తామని అలాగే రాత్రి 11 గంటలకు రోడ్లపై చలికి పడుకున్న వారికి బ్లాంకెట్స్ రోడ్లపై చలికి పడుకున్న వారికి బ్లాంకెట్స్ పంపిణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 5వ రోజు జయంతి నాడు టవర్ వద్ద అల్పాహార పంపిణీ బీద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ,అన్నదానం సామూహిక సత్యసాయి వ్రతాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేంధర్,చిటుమల్ల లక్ష్మినారాయణ,ఎర్ర సత్తయ్య,గుండ రాజశేఖర్,ఠాకూర్ నారాయణ్‌సింగ్ తదితరులు మహిళా విభాగం నుండి చిటుమల్ల జయశ్రీ,బట్టు శ్రీలత,గుండ అర్చన,అర్వపెల్లి వీణ,నాగమల్ల ఉదయ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలనను ఆదర్శంగా తీసుకోవాలి

రామగిరి ప్రభాతవార్త :

మగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని శ్రీపాద భవన్లో నిర్వహించారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవారు ఇందిరాగాంధీ దేశానికి చేసిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ,ఆమె చూపించిన నాయకత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ,వారి ఆదర్శాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలనను ఆదర్శంగా తీసుకుందని,ఆ మహనీయురాలి స్ఫూర్తితోనే పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తులసీరాం గౌడ్,ఆరేల్లి కొమురయ్య,ముస్త్యాల శ్రీనివాస్, మోత్కూరి అవినాష్ ,గాజుల శ్రీనివాస్,చాట్ల సదానందం,శనిగరం తిరుపతి,గాజుల భూమయ్య, బంకు మల్లేష్ ,పంజాల రాకేష్ ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సాక్షిగా ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములడ రాజన్న దర్శనానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రాజన్న సాక్షిగా ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవి డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ బహిరంగ సభకు వస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వేములవాడ రాజన్న సాక్షిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు . 420 హామీలు చెప్పి గద్దెనెక్కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎలక్షన్లో హామీ ఇచ్చిన విధంగా వృద్ధులకు 4000 పెన్షన్ మరియు మహిళలకు 2500 పెన్షన్ 500 రూపాయలు వరికి బోనస్ యువతులకు స్కూటీలు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ పోయాయి అని 11 నెలలు గడుస్తున్న వాటి ఊసే ఎత్తడం లేదని విద్యార్థుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. గురుకులాలను పట్టించుకున్న నాథుడు కరువయ్యాడని అన్నారు . వీటన్నిటిని ప్రధాన ప్రతిపక్షమైన టిఆర్ఎస్ ఎప్పటికప్పుడు నిలదీస్తా ఉంటే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు . కేటీఆర్ ను ఏదో విదంగా అరెస్టు చేయాలని ఎలా జైలుకు పంపాలి అని ఆలోచనలు మానుకొని ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు మట్టి శ్రీనివాస్. నాయకులు అనిల్ గౌడ్. వెలువల శ్రీనివాస్. శ్యామల శ్రీకాంత్. నవీన్. సాయి. అరవింద్ పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత విక్రమ్‌గౌడ్ మృతి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నక్సల్స్ కార్యకలాపాలను పూర్తి స్థాయిలో 2026 నాటికి కూకటివేళ్లతో పీకివేయాలన్న కేంద్ర ప్రభుత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి, జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. చత్తీస్‌ఘడ్, మహార్గాష్ట, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గత 10 మాసాలలో జరిగిన అనేక ఎన్‌కౌంటర్‌లను ప్రజలు మర్చిపోకముందే, మంగళవారం కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి జిల్లా, కర్కల తాలూకాలోని కబ్బినలే గ్రామంలో సోమవారం రాత్రి యాంటీ నక్సల్స్ ఫోర్స్ (ఏఎన్ఎఫ్) బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు విక్రమ్ గౌడ్ అలియాస్ శ్రీకాంత్ మృతి చెందినట్లు, ఉడిపి జిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. గత 20 సంవత్సరాలుగా విక్రమ్‌గౌడ్ పలు రాష్ట్రాలలో పోలీసులకు మోస్ట్ వాంటేడ్ నక్సలైట్‌గా ఉన్నాడు. ఏళ్ల తరబడి పోలీసులు విక్రమ్ గౌడ్ కోసం, అనేక సెర్చ్ అపరేషన్‌లు చేపట్టిన పలుమార్లు తప్పించుకుని పోయినట్లు పోలీసులు తెలిపారు. కబ్బినాల, సీతాంబేలు అటవి ప్రాంతంలో నిర్వహిస్తున్న యాంటీ నక్సల్స్ సెర్చ్ అపరేషన్ దళాలకు మావోయిస్టుల బృందానికి బీకర కాల్పులు చోటు చేసుకోవడంతో, ఈ ఎదురుకాల్పుల్లో విక్రమ్‌గౌడ్ మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. మావోయిస్టు నక్సల్స్ సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఏఎన్ఎఫ్ పోలీస్ బలగాలు ఆపరేషన్ ముమ్మరం చేసారు. చిక్కమంగుళూరు జిల్లా జయపూర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంటిని ఆ ప్రాంత నక్సల్స్ దళం సందర్శించిన తర్వాత కొప్ప తాలూకాలోని, యెడగుండ గ్రామంలోకి నక్సల్స్ ప్రవేశించారన్న పక్కా సమాచారంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేయడంతో సోమవారం రాత్రి ఐదుగురు మావోయిస్టు నక్సల్స్, కిరాణాషాపు వద్ద నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేందుకు రావడంతో ఒక్కసారిగా నక్సల్స్ పోలీసులను పసిగట్టి ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. విక్రమ్‌గౌడ మృతి చెందగా, మిగిలిన మావోయిస్టులు తప్పించుకుపోయినట్లు పోలీసు అధికారులు మీడియాకు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాలను యాక్టివ్‌గా నిర్వహించే విక్రమ్‌గౌడ, పలు హింసాత్మక సంఘటనలో పాల్గొన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత కర్ణాటక ప్రాంతంలలో ఉన్న ఇతర మావోయిస్టు దళాలు అప్రమత్తమయ్యే అవకాశాలు ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. విక్రమ్‌గౌడ ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా ఆ ప్రాంత పోలీస్ అధికారులు వెల్లడిస్తున్నారు.





రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలతో పాటు కేంద్ర మావోయిస్టు కమిటీలో బాధ్యుడుగా బాధ్యతలు నిర్వహించినట్లు తెలుస్తుంది. విక్రమ్‌గౌడ మీద లక్షలాది రూపాయల రివార్డు పోలీసులు కొన్ని ఏళ్ల క్రితమే ప్రకటించినట్లు తెలియవచ్చింది. విక్రమ్‌గౌడ ఎన్‌కౌంటర్‌తో ఉడిపి జిల్లాలో ఎక్కడ ఏమి జరుగుతుందోనన్న తీవ్ర భయానక పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తుంది.

## క్రీడ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23,24 తేదీలలో మానకొండూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈశా గ్రామోత్సవం పేరిట నిర్వహించే, క్రీడ పోటీల పోస్టర్ నీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆవిష్కరించారు...ఈ కార్యక్రమంలో ఈషా వాలంటీర్ సుశాంత్,నాగరాజు,శ్రవణ్,ఆకాష్ లు పాల్గొన్నారు.. మహిళాలకు త్రో బాల్, పురుషలకు వాలి బాల్ పోటిలను నిర్వహిస్తున్నట్లు ఈశ ఫౌండేషన్ వారు తెలిపారు.ఈ క్రీడల్లో విలేజ్ టూ విలేజ్ కి సంబందించిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలనీ కోరారు.

## బీజేపీ నాయకుడుని ఆరోపణలపైన సమగ్ర విచారణ జరిపించాలి

**- నిజాన్ని వెలికితీసి దోషులను శిక్షించాలి - డిజిపికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు లేఖ**



**మంథని - ప్రభాతవార్త:** తనపైన తన సోదరునిపైన బిజెపి నాయకుడు చేసిన సోషల్‌మీడియా వేదికగా చేసిన అసత్యఆరోపణలపైన సమగ్ర విచారణ జరిపించి నిజాలను వెలికితీసి దోషులను శిక్షించాలని లని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాష్ట్ర డిజిపికి లిఖిత పూర్వకంగా కోరారు. గత మూడు రోజుల నుండి బిజెపి నాయకుడు చేసిన అసత్య ఆరోపణలు రాజీకీయ లబ్దికోసం ఎంతకైన దిగారిపోయే నీచ సంస్కృతి జూగుత్సా కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. సామాజిక మాద్యంలో ఏది మాట్లాడిన చెల్లుబాటు అవుతుందన్న దోరణి పెరిగిపోయిందని ఇటువంటి నీచ సంస్కృతికి చరమగీతం పాడాల్సిన సమయం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. సామాజిక మాద్యంలో తనపైన తనసోదరునిపైన చేసిన అసత్య ఆరోపణలపై సంపూర్ణ విచారణ జరిపించాలని ఈవిషయంలో నిష్పక్షపాతంగా వ్యవహారించి నిజానిజాలువెలికి తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిజిపి కోరారు. కాగా స్వయంగా మంత్రి శ్రీదర్‌బాబు తనపైన వచ్చిన అసత్య ఆరోపణలపైన విచారణకు సిద్దపడటంతో ఈ వ్యవహారానికి ఇక తెరపడినట్లే.

## రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇ.శ్రీధర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కమిషనర్‌కు వేద మంత్రోచ్ఛరణల నడుమ స్వస్తి పలికి ఆహ్వానించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి ఆయనకు శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట డిసి ఎం.రామకృష్ణ రావు, ఈఈ రాజేష్ ఉన్నారు.

**సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన...**

సిఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను దేవాదాయ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ పరిశీలించారు. రాజన్న ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం, రామగుండం, జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తా

### -టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బుర్ర

పెద్దపల్లి ప్రభాతవార్త



జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుతో పాటు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం పెద్దపెల్లి పట్టణంలో యూనియన్ జిల్లా శాఖ మెంబర్ షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించి సంఘ సభ్యులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే ఐజేయూ ఎనలేని కృషి చేస్తున్నదని, సంఘం సభ్యుల ప్రయోజనాలు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గానీ జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు, ఇంటి మంజూరు కోసం గతంలో అనేకసార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. పలుసార్లు ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా కూడా ఇప్పటివరకు జర్నలిస్టుల ఇంటి స్థలాలు, ఇండ్ల సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ మేరకు సంఘం ఇదివరకే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా జిల్లాలో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసి, వచ్చే నెలలో జిల్లా మూడవ మహాసభలను నిర్వహిస్తామని బుర్ర సంపత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, జిల్లా కార్యదర్శి బాలసాని రాజయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకింది చంద్రమోళి, విద్యాసాగర్ రావు ,ఆకుల రమేష్ జర్నలిస్టులు దితరులు పాల్గొన్నారు .

## పట్టభధ్రుల సమస్యల పరిష్కారానికి పెద్దన్న పాత్ర పోషిస్తా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో ప్రకారం ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను స్థానికతను దృష్టిలో ఉంచుకొని వారి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలువురు పట్టబద్ధులను, న్యాయవాదులను, పెన్షనర్లను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పట్టభద్రులు , నిరుద్యోగులు ప్రైవేటు యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత యాప్ రూపొందించి వారికి సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు.. ప్రైవేటు విద్యాసంస్థల నుండి ఒక విద్యావేత్తగా తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని.. ప్రైవేటు యాజమాన్యాల హక్కుల పోరాటానికి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తానని అన్నారు.. గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు రాజకీయాలకే పరిమితమయ్యారని..ఉద్యోగ నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని.. రాజకీయ పునరావసం కోసమే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని.. గెలిచిన తర్వాత పట్టభద్రుల సమస్యలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... తనను ఎమ్మెల్సీగా గెలిస్తే ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ తో పాటు, వారి యాజమాన్యాలతో మాట్లాడి వారికీ (లీతీళీ ) ..మినిమం బేసిక్ శాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకై కృషి చేస్తానని అన్నారు.. ఔట్సోర్సింగ్,,పార్ట్ టైం, గెస్ట్ లెక్చరర్ లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా జీతాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు... అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కు కృషి చేస్తానని అన్నారు..చాలా చోట్ల కోర్టు భవనాలలో మౌళిక సదుపాయాలు లేక శిథిలావస్థలో ఉన్నాయని.. కొన్నిచోట్ల అద్దె భవనాల్లో కోర్టులు నడుస్తున్నాయని.. న్యాయవాద వృత్తిలోకి విచ్చేస్తున్న యువ న్యాయవాదులకు ప్రభుత్వం తరఫున5 వేల గౌరవ వేతనం ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు... ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులకోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు...

## కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి దేశం కోసం "ఇందిరా"చేసిన సేవలు చిరస్మరణీయం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారతదేశం కోసం స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతకు ఇందిరాగాంధీ చేసిన కృషి మారువలేనిదని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధి జయంతి సందర్భంగా జగిత్యాలలోని ఇందిరా భవన్లో మంగళవారం నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా,నివాళులర్పించి ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు. ,అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నాయకులతో కలిసి జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ లు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు మాట్లాడుతూభారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిర గాంధీ అని ,దేశం కోసం వారు చేసిన సేవలు మరువలేనివనీ,ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం కోసం బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత శ ఇందిరాగాంధీ గారికే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్ళిన వీర వనిత అని, దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చారని తెలిపారు. దేశ ప్రతిష్ఠతను ఇనుమడింప చేశారని కొనియాడారు. బూసంస్కరణలు చేపట్టి సాగు చేస్తున్న రైతులకు భూమిపై హక్కు కల్పించారని అన్నారు. అలిన దేశాల ఉద్యమం, ఐక్యరాజ్యసమితిలో ఇందిరమ్మ పాత్ర మన దేశ ప్రతిష్టను పెంచిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇందిరమ్మ ఇళ్ళు లేని గ్రామం లేదని స్పష్టంచేశారు. పెదల్లో, మహిళల్లో ఆత్మ స్థైర్యం నింపారని వివరించారు. దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ఇందిరాగాంధీ పాటుపడ్డారని పేర్కొన్నారు. ఇందిరమ్మ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నేతలని, వారి త్యాగాలు దేశం మర్చిపోదని జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ లు స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త మోహన్, బండ శంకర్,తాటిపర్తి శోభారాణి, దుర్గయ్య, నక్క జీవన్, గాజంగి నందయ్య, గాజుల రాజేందర్,ముస్కు దామోదర్ రెడ్డి,అల్లాల రమేష్ రావు,మన్సూర్,పుప్పాల అశోక్, చిట్ల అంజన్న, తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, ఎన్నం మధుకర్ రెడ్డి, ధర రమేష్,నేహల్, మహంకాళి రాజన్న, కమాటాల శ్రీనివాస్, పిప్పరి అనిత,బొల్లి శేఖర్, ద్యావర శ్రీనివాస్, చందా రాధకిషన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలో జరిగిన మాతృ మరణాలపై సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ఎండిఆర్ కమిటీ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం ఆఫీసర డాక్టర్ బి.వాణిశ్రీ, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సదానందం, అనస్థీషియన్ డాక్టర్ రమణ, గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ శ్రీరామ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కిరణ్ తదితరులున్నారు.

## నిర్దేశిత లక్ష్య సాధనకు సమష్టి కృషి

### - జిఎం కో ఆర్డినేషన్ ఎస్డిఎం ఎం.సుభానీ

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

నిర్దేశిత బొగ్గు లక్ష్య సాధనకు సమష్టి కృషి చేయాలని సింగరేణి జిఎం కో ఆర్డినేషన్ ఎస్డిఎం ఎం.సుభానీ అన్నారు. జిఎం కో ఆర్డినేషన్ ఎస్డిఎం సుభానీ, ఏరియా జనరల్ మెనేజర్ బి.వెంకటయ్య, ఏరియా ముఖ్య అధికారులతో మంగళవారం సమావేశమై బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, బొగ్గు రవాణా, బొగ్గు ఓబి వెలికి తీతపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యాలు సాధించడానికి తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు. బొగ్గు వీలైనంత త్వరగా రవాణా చేయాలని కోల్ట్రాన్స్పోర్టు కాంట్రాక్ట్ ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, అధికారులు నర్సింహ రావు, ఎస్.అనిల్ కుమార్, మురళీకృష్ణ, వెంకట రామచంద్ర, ధనుంజయ, బూక్య దేశాయి, జె.సునీత, షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## నారాయణ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు

రామగిరి ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దిద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ఆయన సోదరుడు శ్రీనుబాబు లపై చల్ల నారాయణ రెడ్డి సోషల్ మీడియా ద్వారా చేసిన అసత్య ఆరోపణలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని పన్నూరు మాజీ ఎంపిటిసి మూస్త్యాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసుకొని వారు మాట్లాడారు. మీ స్వార్ధ రాజకీయ లబ్ధి కోసం, మంథని నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మంత్రి ఆయన సోదరునిపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరణ పొందితే అది చూసి ఓర్వలేకే ఇలా అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. శ్రీధర్ బాబు ఆరు గ్యారెంటీలకు రూపకల్పన చేసి తెలంగాణ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని, భారత కాంగ్రెస్ పార్టీలో,తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో క్రియాశీల మంత్రి గా ఉన్న శ్రీధర్ బాబు మీద వారి సోదరుడు శీను బాబు మీద అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోకపోతే మీకు సరైన పద్ధతిలో బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెల్లి కొమురయ్య, బర్ల శ్రీనివాస్, సిద్ధం మురళీకృష్ణ, ముక్కెర అవినాష్ పాల్గొన్నారు.

## వరికొయ్యలు కాల్చడంతో కలిగే నష్టాలపై రైతులకు అవగాహన

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరికొయ్యలు కాల్చడం, యాజమణ్య పద్ధతులపై ఏడీఏ రామారావు మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ రామారావు మాట్లాడుతూ వరికొయ్యలు కాల్చడంతో నేలల్లో కర్బన శాతం తగ్గుతుందని దీంతో భూసారం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. నేలల్లో నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాలు తగ్గి దిగుబడి తగ్గుతుందని తెలిపారు. వరికొయ్యలు కాల్చకుండా కలియదున్నడంతో నేలల్లో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యఅధికారి ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతిలతో పాటు రైతులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు

చందుర్తి నవంబర్ 19 ప్రభాతవార్త

వరి కొయ్యలు కాల్చుతే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు అన్నారు. మండలంలో అనంత పల్లె గ్రామంలో కోసిన వరి పంటలను పరిశీలించారు, అనంతరం రైతులతో మాట్లాడుతూ వరి కోయ్యలను కాలిస్తే పర్యావరానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఇందుకోసం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యవసాయంలో ప్రస్తుత కూలీలు కొరత ఉండడంతో రైతులు యంత్రాలను ఆశ్రయిస్తున్నారని,వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తుండడంతో గడ్డి వినియోగం తగ్గిపోతుందని పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తుండగా మిగతావారు అలాగే పొలంలో వదిలేస్తున్నారని, తదుపరి పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో పాటు గడ్డిని దహనం చేస్తున్నారని రైతుల అవగాహన లోపంతో చేస్తున్న ఈ చర్యతో భూమిలోని అవశేషాలు, ఖనిజలవణాలు నశిస్తాయని భూసారానికి ముప్పు పొంచి ఉందని అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలువరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందని విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందన్నారు,ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం, దిగుబడి తగ్గిపో తుందని, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయన్నారు,పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో తిరిగే పాములు ముంగిసలు, ఉడుములు, తొండలు ఇలా అనేక రకాల జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పంట దిగుబడులు తగ్గిపోతాయని అన్నారు. వరి కొయ్యలు నేలలో కలియ దున్నటం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని, కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుందన్నారు.

# నేడు వేములవాడలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

- రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- 1100 మందితో భారీ పోలీసు బందోబస్తు

కొనరావుపేట, ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వేములవాడలో పర్యటించనున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం కేటాయించిన 76 కోట్ల పనులకు, రాజన్న ఆలయ ప్రధాన ద్వారం నుంచి బ్రిడ్జీ వరకు 47 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పుతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హెలికాప్టర్ ద్వారా వేములవాడకు నేడు ఉదయం 9గంటల 30 నిమిషాలకు చేరుకుంటారు. ముందుగా రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు.

**పర్యటన ఇలా...**

సిఎం రేవంత్ రెడ్డి ఉదయం 9.30గంటలకు హెలికాప్టర్ ద్వారా వేములవాడ చేరుకుంటారు. 10గంటలకు రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు చేస్తారు. రాజన్న ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలికి 10గంటల 30 నిమిషాలకు చేరుకుంటారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం తిరిగి హైదరాబాద్ బయలు దేరుతారు.

**సిఎం పర్యటనకు సర్వం సిద్ధం**

వేములవాడ సిఎం పర్యటన నేపథ్యంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాజన్న ఆలయ గుడి చెరువులో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. 30 ఎకరాలలో ఉన్న బహిరంగ సభ స్థలాన్ని చదును చేశారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ వేదిక వరకు తారు రోడ్డు వేశారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్, ఐజి, ఎస్పీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు 50వేల మందిని తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేస్తుంది.

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...**

సిఎం పర్యటనలో భాగంగా వేములవాడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సంబంధించి 76 కోట్లను విడుదల చేశారు. అందుకు సంబంధించిన పనులను వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు. బ్రిడ్జీ నుంచి ఆలయ ప్రధాన ద్వారం వరకు 47 కోట్ల నిధులతో రోడ్ల వెడల్పునకు శంకుస్థాపన చేస్తారు. మిడ్ మానేరు ముంపు గ్రామాలలో 4696 మంది నిర్వాసితులకు 235 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల పనులకు, 50 కోట్లతో చేపట్టే నూలు డిపో నిర్మాణ పనులకు, 45 కోట్లతో మూలవాడు బ్రిడ్జీ నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు, 166 కోట్లతో వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ నిర్మాణం పనులు, 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణ పనులు వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు.

**పటిష్ట బందోబస్తు...**

సిఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు వేములవాడలో పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు. ఐజి, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సిఎం సందర్శించే ప్రాంతాలను పోలీసులు జల్లెడ పట్టారు. డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్లతో ముమ్మర తనిఖీలు చేశాయి. సుమారు 11వందల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆంక్షలు విధించారు. నేడు ఉదయం 8గంటల నుంచి సిఎం పర్యటన ముగిసే వరకు పట్టణంలో పోలీసు ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.

## రోడ్డుకు దూరంగా విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి ఎక్స్ రోడ్డు క్రాసింగ్ నుంచి మండల కేంద్రం వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంబాలను రోడ్డుకు కొంత దూరంగా ఏర్పాటు చేయగా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ స్తంబాలను రోడ్డుకు పక్కనే వస్తున్న కారణంగా ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ రోడ్డు వెడల్పు పనులు జరిగితే ఇబ్బందులు ఎదురవుతాయని, రోడ్డును ఆనుకొని వేయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు దూరంగా విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## ఉక్కు మహిళ ఇందిరా గాంధీ

కొనరావుపేట, ప్రభాతవార్త.




దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు మహిళని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కొనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ప్రధానిగా ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు మందాల లింబయ్య, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహాచారి, పెంతల శ్రీనివాస్, నందు గౌడ్, బోయిన దేవరాజు, మస్కూరి కాశీరాం, పౌల్, అజీమ్, సదానందం, అశోక్, శోభజన్, నిత్యానందం తదితరులున్నారు.

## బిలుశ్రీ రాలేఊని వఠాొ దీశిౌళఅ

**- ఆరు బయటనే వంటలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.





బిల్లు రాలేదని ఓ కాంట్రాక్టర్ వంట గదికి తాళం వేశాడు. దీంతో ఏం చేయలేని పరిస్థితిలో మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాల ఆవరణలో ఆరు బయట వంటలు వండాల్సిన పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళ్తే... కొనరావుపేట మండలంలోని ధర్మారం పాఠశాలలో ఈ ఘటన జరిగింది. నిర్మాణం పూర్తి చేసిన తనకు బిల్లు రావడం లేదని అసహనంతో కాంట్రాక్టర్ వంట గదికి తాళం వేశాడు. అయితే మంగళవారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసమని మధ్యాహ్న భోజన కార్మికులు ఆరుబయటనే కట్టెల పొయ్యిపై వంటలు వండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే బిల్లు రాకపోతే పై అధికారులకు విన్నవించాల్సింది పోయి వంట గదికి వేయడంపై ఆగ్రహం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

కొనరావుపేట, ప్రభాతవార్త.

వేములవాడలో నేడు జరిగే సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాసా పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేములవాడలో జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న దృష్ట్యా మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు మందాల లింబయ్య, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహాచారి, పెంతల శ్రీనివాస్, నందు గౌడ్, బోయిన దేవరాజు, మస్కూరి కాశీరాం, పౌల్, అజీమ్, సదానందం, అశోక్, శోభజన్, నిత్యానందం తదితరులున్నారు.

## అఖిల విశ్వ గాయత్రి హరిద్వార్ వారి నిర్వహణలో క్యాంపు కోదండ రామాలయ గాయత్రి మహాయజ్ఞం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు కోదండ రామాలయ కళ్యాణ వేదికపై అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్ వారి నిర్వహణలో,24 కుండముల గాయత్రి మహా యజ్ఞం వైభవంగా జరిగింది.వేలాదిమంది భక్తులు ఈ మహాయజ్ఞంలో పాల్గొన్నారు. కార్యక్రమానంతరం నిర్వాహకులు మహా అన్నప్రసాదం అందించారు.ఈనాటి కార్యక్రమంలో హరిద్వార్ నుంచి విచ్చేసిన శివాజీ రావు,సందీప్ బిస్నోయి,గణపతి వైష్ణవ్,పాటి,స్థానిక గాయత్రి పరివార్ సభ్యులు,వేముల రాంరెడ్డి,కటకం అమర్నాథ్,రామాలయ అధ్యక్షులు మాధవరెడ్డి,రంగు రాజయ్య,ఎలగందుల సుధాకర్,కుందారపు ప్రభాకర్,రిటైర్డ్ ఉద్యోగి రాజన్న,అశోక్ జి,జలేంధర్‌రావు,సామాజిక కార్యకర్త తౌటు రాంచంద్రం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 107 జయంతి సందర్భంగా బుగ్గారం బస్టాండ్ ఆవరణలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అన్ని గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాంటీబయాటిక్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలి

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (న్యూపిహెచ్‌సి)లో ఉపకేంద్రంలో యాంటీబయాటిక్స్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించి,అందరిచే ప్రతిజ్ఞ (యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ )చేయించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డా.లవ కుమార్ మాట్లాడుతూ యాంటీబయాటిక్స్ ను న్యాయబద్ధంగా,మోతాదుగా వినియోగించాలని,ఆరోగ్య సంరక్షణ ప్రదాత సూచించిన విధంగా మాత్రమే యాంటీబయాటిక్స్ తీసుకోవాలని సూచించారు.

## కరువైన పర్యవేక్షణ

**-ఎక్కువ రేటుకు సరుకులు అమ్మకాలు**

**-తరాజు బాట్లకు ముద్రలు వేయని వేయం పత్తి, ధాన్యం కొనుగోలులో తూకంలో మోసాలు**

**-షాపులు తనిఖీలు చేయని వైనం తీవ్రంగా నష్టపోతున్న వినియోగదారులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దుకాణాలలో ఎక్కువ రేటుకు సారుకులు అమ్మకుండా తరాజు బాట్లతో తూకాంలో మోసం చేయకుండా వినియోగదారులనుకె తూనికల కొలతల అధికారులు షాపులను తనిఖీ చేస్తూ మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇష్టరాజ్యంగా వ్యాపారులు నిర్వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో వ్యాపారాలు ఎక్కువగా కొనసాగుతున్నప్పటికీ అనేకమంది వినియోగదారుల నుండి డబ్బులు దండుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుంటారు. జడ్చర్ల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా జిల్లాలో వ్యాపారాలు ఎక్కువగా సాగుతుంటాయి. కొందరు వ్యాపారాలను వస్తువులు ఎక్కువ రేటుకు అమ్మడం కొందరు, అందరు వ్యాపారులు తూకం వేసే మిషన్లలో మార్చడం వినియోదారులు పతి కిలో కొనుగోలుపై 80 నుండి 100 గ్రాముల లోపు నష్టం కలిగించే విధంగా ఎలక్ట్రానిక్ మిషన్లో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తూనికల కొలతల అధికారులు పెట్రోల్ బంకులు తనిఖీలు చేయడంతో పాటు , ప్రతి షాపులో ఎలక్ట్రానిక్ కాంటతో పాటు తరాజు బాట్లు సంవత్సరానికోసారి నూతనంగా ముద్ర వేయాల్సి ఉంటుంది కానీ సంవత్సరాలు గడిచినప్పటికీ ఇలాంటి తనికెలు గాని తరాజు బాట్లకు ముద్రలు గాని వేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రతి షాపులో ఎక్కువ రేటు వస్తువులు అమ్మకుండా ఎలక్ట్రానిక్ కాంటా లో మార్పులు చేయకుండా తరాజు బాట్లలోలో ముద్రలు వేయాలని వినియోగదారులు మోసపోకుండా నష్టపోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు